

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290

వార్త వేకువ
విలేకర్లు కావలెను.
వార్త వేకువ తెలుగు దినపత్రికకు
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వార్తల సేకరణ కొరకు రిపోర్టర్లు కావలెను. జర్నలిజంపై ఆసక్తిగల వారికి అవకాశం కల్పిస్తున్నాము. ఆసక్తిగలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించవచ్చును.
సెల్ - 9133444314

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 38 వెల : 4 పేజిలు : 08 ఆదివారం 07 - 06 - 2026

## ఐరాసలో పాక్‌కు భారత్ గట్టి కౌంటర్.. కశ్మీర్‌పై మరోసారి స్పష్టత



- ఐరాసలో జమ్ముకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన పాకిస్థాన్‌కు భారత్ కౌంటర్
- కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, విడదీయరానిదని స్పష్టీకరణ
- గిల్గిట్-బల్టిస్థాన్‌లో పాక్ ఎన్నికల నిర్వహణపై తీవ్ర నిరసన
- ఆక్రమించిన ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్

**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 06 :**
జమ్ముకశ్మీర్ అంశంపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. జమ్ముకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, అది తమ అంతర్గత వ్యవహారమని గట్టిగా స్పష్టం చేసింది. శుక్రవారం ఐరాస సర్వసభ్య సమావేశంలో భద్రతా మండలి వార్షిక నివేదికపై చర్చ సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించగా, ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీశ్ తీవ్రంగా స్పందించారు. - మిగతా 2 లో

## ఢిల్లీ అగ్ని ప్రమాదం.. వంటమనిషి చేసిన తప్పే అంతమంది ప్రాణాలు తీసిందా?



- ఢిల్లీ హోటల్ ప్రమాదంలో వంటమనిషి అరెస్ట్
- స్టవ్ పేలడంతో పవర్ ఆఫ్ చేసిన కేశవ్ నేగి
- కరెంట్ పోవడంతో లాక్ అయిన ఎలక్ట్రానిక్ తలుపులు
- బయటకు రాలేక 21 మంది మృతి
- విచారణ ముమ్మరం చేసిన ఢిల్లీ పోలీసులు

**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 06 :**
ఢిల్లీలో జరిగిన అగ్ని ప్రమాదంలో 21 మంది సజీవ దహనమైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే హోటల్ యజమాని లవకేష్ బజాజ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. తాజాగా వంటమనిషి కేశవ్ నేగిని అదుపులోకి తీసుకున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. కిచెన్‌లో మంటలు అంటుకోగానే కేశవ్ చేసిన ఓ పెద్ద పొరపాటే ఇంతమంది మరణానికి దారితీసిందని పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. - మిగతా 2 లో

## అమరావతి రాజధాని పనుల్లో వేగం



- అమరావతిలో ఏళ్లుగా నిలిచిపోయిన నిర్మాణ పనులు మళ్లీ ముమ్మరం
- సగంలో ఆగిన భవనాల వద్ద పెరిగిన చెట్లను తొలగిస్తున్న యంత్రాలు
- నిర్మాణాల పునఃప్రారంభంపై పాత గుత్తేదారులతో అధికారుల చర్చలు
- వీలైనంత త్వరగా రాజధాని భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తేవడం

**వార్త వేకువ , అమరావతి, జూన్ 06 :**
ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ఏర్పాటు తర్వాత రాజధాని అమరావతిలో మళ్లీ పనులు ఊపందుకున్నాయి. గత కొంతకాలంగా నిలిచిపోయిన భవనాల నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా రాజధాని - మిగతా 2 లో

## సర్వే చేస్తాం...

### తేడాగా ఉన్నవాళ్లను వదిలించుకుంటాం

### 'ది సీక్రెట్' పుస్తకాన్ని ప్రతి కార్యకర్తా చదవాలి

- పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ
- తప్పులు చేసేవారిని వదిలించుకుంటానని హెచ్చరిక
- డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టామన్న ముఖ్యమంత్రి
- లోకేష్ పట్టుదలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచన



**వార్త వేకువ , అమరావతి, జూన్ 06 :**
తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణికమని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చి చెప్పారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన - మిగతా 2 లో



## డ్రోన్ దాడులు జరిగినా వెనక్కి తగ్గలేదు.. రష్యా సదస్సులో నిబద్ధత చాటుకున్న లోకేష్

- రష్యాలో జరిగిన అంతర్జాతీయ ఆర్థిక సదస్సుకు హాజరైన మంత్రి నారా లోకేష్
- సదస్సు ప్రారంభానికి ముందు సెయింట్ పీటర్స్‌బర్గ్‌పై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులు
- దాడులు జరిగినా ముందుగా నిర్ణయించిన పర్యటనను కొనసాగించిన లోకేష్
- ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశం
- పెట్టుబడిదారులకు ఇచ్చిన మాటకే కట్టుబడినట్లు వెల్లడి

**వార్త వేకువ , అమరావతి, జూన్ 06 :**
రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో కీలకమైన అంతర్జాతీయ ఆర్థిక సదస్సు ప్రారంభం కావడానికి కొన్ని గంటల ముందు ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో ఉద్రిక్తత నెలకొంది. ఇలాంటి భయానక పరిస్థితుల్లోనూ, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా నారా లోకేష్ ఆ సదస్సుకు హాజరై తన నిబద్ధతను, ధైర్యాన్ని ప్రదర్శించారు. భారతదేశం నుంచి హాజరైన ఏకైక రాష్ట్ర ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ - మిగతా 2 లో

## అన్నామలై కొత్త ఉద్యమం... 24 గంటల్లో 14 లక్షల మంది చేరిక!

- బీజేపీకి రాజీనామా చేసిన తమిళనాడు నేత అన్నామలై
- 'వియ్ ది లీడర్స్' పేరుతో కొత్త రాజకీయ ఉద్యమం ప్రారంభం
- ప్రారంభించిన 24 గంటల్లోనే 14 లక్షల మంది చేరిక
- ఆయనకు మద్దతుగా పలువురు నేతల రాజీనామా




**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 06 :**
తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై బీజేపీకి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. జూన్ 5న పార్టీ ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపిందే. వెంటనే ఆయన 'వియ్ ది లీడర్స్' పేరుతో - మిగతా 2 లో

## న్యాయవాదులకు పూర్తి రక్షణ

### 'తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం-2026' అమలు




- 'న్యాయవాదుల రక్షణ చట్టం-2026' రాష్ట్రంలో అధికారికంగా అమలు.
- న్యాయవాదులపై దాడులు, బెదిరింపులకు పాల్పడితే కఠిన జైలు శిక్ష.
- ఎలాంటి భయం లేకుండా పనిచేసుకునేలా చట్టపరమైన రక్షణ.
- ప్రభుత్వ తాజా నిర్ణయం పట్ల న్యాయవాద వర్గాల్లో సంతోషం.

## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు.. దక్షిణ కోస్తా, రాయలసీమకు అలర్ట్

- జూన్ 4న కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు
- వేగంగా ముందుకు కదిలి నేడు ఏపీలో అడుగుపెట్టిన రుతుపవనాలు
- ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



**వార్త వేకువ , అమరావతి, జూన్ 06 :**
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. వాతావరణ శాఖ అధికారుల సమాచారం ప్రకారం... జూన్ 4న కేరళను తాకిన రుతుపవనాలు, అక్కడి నుంచి అత్యంత వేగంగా ముందుకు కదిలి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగుపెట్టాయి. - మిగతా 2 లో

## ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఈఏసీ మీటింగ్ - దేశ ఆర్థికాభివృద్ధి వ్యూహాలపై చర్చ



- మనదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వచ్చిన ఒక అవకాశం
- రెపోరేటును 2.52 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు.
- నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత ఆర్థిక వ్యవస్థ మార్కెట్ అంచనాలకు మించి రాణించింది
- దేశ ఆర్థిక రక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు

**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 06 :**
ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి సభ్యు లతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యా లను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్‌పై, అలాగే ప్రపంచంపై చూపే - మిగతా 2 లో

## మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### 'తెలంగాణ భవిష్యత్ దార్శనిక పత్రం-2047' ఆవిష్కరణ

- 2047 కల్లా తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడం.
- రాష్ట్రాన్ని నగర, నగర శివారు, గ్రామీణ అనే మూడు ప్రత్యేక ఆర్థిక మండలాలుగా అభివృద్ధి చేయడం.
- మూసీ ప్రక్షాళన, 360 కిలోమీటర్ల ప్రాంతీయ వలయ రహదారి, నగర రవాణా రైలు విస్తరణ.
- కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయడం, యువతకు ఆధునిక నైపుణ్యాల శిక్షణ.
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- 'తెలంగాణ భవిష్యత్ దార్శనిక పత్రం' విడుదల

TELANGANA RISING 2047



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 06 :**
రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగా మిగా నిలిపేందుకు మరియు రాబోయే రెండు దశాబ్దాల సమగ్ర అభివృద్ధికి దిక్సూచిగా నిలిచే "తెలంగాణ భవిష్యత్ దార్శనిక పత్రం-2047"ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఒక ప్రధాన పెట్టుబడుల ముఖద్వారంగా మార్చడమే - మిగతా 2 లో



## రాష్ట్రవ్యాప్తంగా 'హైడ్రా' విస్తరణ

- రాజధానికే పరిమితమైన 'హైడ్రా' కార్యకలాపాలు ఇకపై తెలంగాణ అంతటా అమలు.
- అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటల సంరక్షణే ప్రధాన లక్ష్యం
- కబ్జాదారులెంతటి వారైనా ఉపేక్షించేది లేదని కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ.
- ఆక్రమణలను అడ్డుకునేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారుల నియామకం

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 06 :**
హైదరాబాద్ నగర పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల కబ్జాలు, మరియు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' వ్యవస్థను ఇక రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం రాజధానికే పరిమితం కాకుండా, తెలంగాణలోని అన్ని జిల్లాల్లో - మిగతా 2 లో

# సంపాదకీయం

## అమెరికా.. అడకత్తెరలో పోకచెక్క

'జడలు విచ్చిన, సుడులు రెచ్చిన/ కడలి నృత్యం శమిస్తుందా/ నడుమ తడబడి, సడలి, ముడుగక/ పడవ తీరం క్రమిస్తుందా' -- పశ్చిమాసియాలో ప్రస్తుత యుద్ధ గతిని గమనిస్తుంటే ద్వితీయ ప్రపంచ యుద్ధ సంగ్రామ కాలంలో మహాకవి మానవీయ సందేహాలు మనకూ తప్పక తలపునకు వస్తాయి. అప్పుడు ఆయనలాగానే ఇప్పుడు మనమూ 'నిజంగానే, నిజంగానే' అని ప్రశ్నించుకోవడం అనివార్యమవుతోంది. 'హోర్ముజ్ జలసంధి సంక్షోభ పరిష్కారానికి-- ఇజ్రాయెల్‌ను సార్వభౌమ దేశంగా గుర్తిస్తూ, దానితో దౌత్య సంబంధాలను మెరుగుపరచుకునేందుకు ఉద్దేశించిన అబ్రహాం ఒడంబడికకు.. కీలకమైన ముస్లిం దేశాలన్నీ సామూహికంగా తమ సమ్మతి వ్యక్తీకరించాలి' అని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనతో పశ్చిమాసియాలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ట్రంప్ పిలుపు అరబ్ దేశాలకు పుండుపై కారం చల్లినట్లయింది. స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటు కాకుండా, ఇజ్రాయెల్‌ను గుర్తించడానికి అరబ్బు, ముస్లిం దేశాలు సిద్ధంగా లేవు. అందుకే అబ్రహం ఒడంబడికకు అవి సానుకూలంగా లేవు. పొరుగున ఉన్న ఈజిప్టు, జోర్డాన్‌లకు ఇజ్రాయెల్‌తో మొదటి నుంచీ దౌత్య సంబంధాలు ఉన్నాయి. 2016లో ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్ సహా మరికొన్ని ఇతర దేశాలు ఈ ఒడంబడిక ద్వారా యూదు దేశంతో సఖ్యతకు స్నేహ హస్తం చాచాయి. అయితే గాజాలో ఇజ్రాయెల్ పాల్పడిన దారుణ మారణకాండ అనంతరం ఏ అరబ్బు లేదా ముస్లిం దేశమూ ఇజ్రాయెల్‌తో అధికారికంగా దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవడం అంత సులువు కాదు. గాజాలో ఘోరాలపై అరబ్బులలో పెల్లుబికిన ఆగ్రహావేశాలే అందుకు కారణం. ఇజ్రాయెల్, అమెరికాలు సంయుక్తంగా తనపై చేసిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఆ దేశాలపై నేరుగా కాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో భాగమైన దుబాయిపై ప్రతి దాడులు చేసింది. గత ఫిబ్రవరి ఆఖరిరోజున ప్రారంభమై కొనసాగుతున్న ప్రస్తుత యుద్ధంలో ఎక్కువగా నష్టపోయింది దుబాయి ఎమిరేట్. అయినా దానికి సహచర అరబ్ సమాజం నుంచి ఎలాంటి సంఘీభావం లభించలేదు. ఎలాంటి సహాయమూ అందలేదు. అబ్రహం ఒడంబడికలో యూఏఈ భాగస్వామి కావడమే అందుకు ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో.. అబ్రహం ఒడంబడికలో విధిగా చేరితీరాలని గల్ఫ్, ఇరాన్‌లతో పాటు ఇతర ప్రధాన ముస్లిం దేశాలపై ఒత్తిడి చేస్తూ ఈ ఒప్పందాన్ని హోర్ముజ్ జలసంధి సంక్షోభ ముగింపునకు ట్రంప్ ముడివేయడంతో పరిష్కార మార్గాలు మరింతగా మూసుకుపోయాయి. శాంతి సాధన పరిస్థితులు మరీ సంక్లిష్టమయ్యాయి. అమెరికా, ఇరాన్ దౌత్యవేత్తలు ఖతార్‌లో సమావేశమై చర్చలను ఒక కొలిక్కి తీసుకువస్తున్నారని అనుకున్న దశలో ఇజ్రాయెల్ ఒత్తిడితో ట్రంప్ ఆ ప్రకటన చేశారనేది బహిరంగ రహస్యం. అనూహ్యంగా అబ్రహం ఒడంబడికను తెరమీదకు తీసుకురావడంతో ఇప్పటి వరకు పశ్చిమాసియా శాంతి చర్చల్లో మధ్యవర్తిగా క్రియాశీలక పాత్ర పోషించిన పాకిస్థాన్ సైతం వెనక్కి తగ్గవల్సి వచ్చింది. ఇరాన్‌తో యుద్ధం నుంచి వీలైనంత త్వరగా సగౌరవంగా బయటపడాలని అమెరికా ఆరాటపడుతుండగా ఆప్తమిత్ర దేశమైన ఇజ్రాయెల్ దాన్ని అడ్డుకుంటోంది. శత్రువును జయించలేక, ఆప్తుడిని అదుపు చేయలేక అమెరికా సతమతమవుతోంది. అమెరికా పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. ఇజ్రాయెల్ కారణాన అరబ్బులలో అమెరికా ప్రతిష్ఠ మసకబారింది. అమెరికాతో ఏ రకమైన శాంతి ఒడంబడిక కుదుర్చుకున్నా అందులో లెబనాన్ అంతర్భాగమని ఇరాన్ స్పష్టం చేయగా, అమెరికా -- ఇరాన్ శాంతి చర్చలతో తమకు సంబంధం లేదని ఇజ్రాయెల్ ప్రకటించింది. పైగా లెబనాన్‌లో దాడులను ఉధృతం చేసింది. తద్వారా యుద్ధం కొనసాగింపునకు తాను సుముఖంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ సంకేతాలిచ్చింది. దక్షిణ లెబనాన్‌తో పాటు రాజధాని బెరూట్‌లోని కొన్ని ప్రాంతాలలో హెజ్బొల్లా ప్రాబల్యం అధికంగా ఉన్నది. మరి హెజ్బొల్లా అనేది ఇరాన్‌కు ఆప్త గెరిల్లా సాయుధ దళం. లెబనాన్‌లో దాడులకు నిరసనగా తాము చర్చల నుంచి వైదొలుగుతున్నట్లుగా ఇరాన్ ప్రకటించిన వెంటనే అమెరికా అధ్యక్షుడు ఇజ్రాయెల్ ప్రధానమంత్రిని బ్రతిమాలి తాత్కాలికంగా దాడులను నిలిపివేయించారు. అయితే ఇది తాత్కాలికమని మరచిపోకూడదు. అరబ్బు-- ఇజ్రాయెల్ వైరం కొత్తదేమీ కాదు. గల్ఫ్-- ఇరాన్ ప్రచ్ఛన్న యుద్ధం కూడా కొత్తదేమీ కాదు. అయితే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇరాన్ ఇప్పుడు హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. ఇది ఒక కొత్త, ఆకస్మిక ఘటన కాగా, దాన్ని అమెరికా అబ్రహం ఒడంబడికతో ముడిపెట్టడం పిడుగుపాటు లాంటి అనూహ్య పరిణామం. అరబ్, ముస్లిం దేశాలకు అవమానకరమైన పరిస్థితి. ఈ సంక్షోభం ఇప్పట్లో సమసిపోయే అవకాశాలు కనిపించడం లేదు. పశ్చిమాసియాలోని రాజకీయ సమీకరణాలు, దౌత్య వ్యూహాలతో ప్రత్యక్ష సంబంధం లేని అనేక దేశాల అవసరాలు హోర్ముజ్ జలసంధితో ముడిపడి ఉన్నాయి. ఇజ్రాయెల్, ఇరాన్ వ్యూహ ప్రతివ్యూహాలతో అవి భారీ నష్టాలను చవిచూస్తుండగా, అమెరికా నిస్సహాయంగా చూస్తుండిపోతోంది.

## ఐరాసలో పాక్‌కు భారత్ గట్టి కౌంటర్..
## కశ్మీర్‌పై మరోసారి స్పష్టత

**మొదటిపేజీ తరువాయి -** "జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం భారత్‌లో అంతర్భాగం, ఎప్పటికీ విడదీయలేనిది. దీనికి విరుద్ధంగా చేసే వాదనలకు చారిత్రక ఆధారాలు లేవు. పాకిస్థాన్ చేస్తున్న నిరాధార వాదనలు ఈ వాస్తవాన్ని మార్చలేవు" అని ఆయన తేల్చిచెప్పారు. ఐరాస వేదికలను పాకిస్థాన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిట్-బల్టిస్థాన్‌లో జూన్ 7న ఎన్నికలు నిర్వహించాలన్న పాకిస్థాన్ నిర్ణయంపై భారత విదేశాంగ శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్ ఆక్రమించుకుందని స్పష్టం చేసింది. అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, ఆర్థిక దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే ఈ ఎన్నికల నాటకానికి తెరలేపిందని ఆరోపించింది. ఆక్రమిత ప్రాంతాలను తక్షణమే ఖాళీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది. అయితే, గిల్గిట్-బల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ చేసిన వ్యాఖ్యలను పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తోసిపుచ్చింది. భారత్ ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొంది.

## ఢిల్లీ అగ్ని ప్రమాదం.. వంటమనిషి చేసిన
## తప్పే అంతమంది ప్రాణాలు తీసిందా

**మొదటిపేజీ తరువాయి -** పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం కేశవ్ కిచెన్‌లోని ఎలక్ట్రిక్ స్టవ్‌ను ఆన్ చేయగానే అది ఒక్కసారిగా పేలిపోయి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో భయపడిన కేశవ్ మంటలను ఆర్పే ప్రయత్నం చేయకుండా.. హోటల్ 'మెయిన్ పవర్ స్విచ్'ను పూర్తిగా ఆఫ్ చేసి దట్టమైన పొగ నుంచి ప్రాణాలు దక్కించుకోవడానికి బయటకు పరుగు తీశాడు. అయితే కేశవ్ పవర్ సప్లైని నిలిపివేయడంతో హోటల్‌లోని ఎలక్ట్రానిక్ సెన్సార్ తలుపులు అన్నీ జామ్ అయి శాశ్వతంగా లాక్ అయిపోయాయి. దీంతో లోపల ఉన్న అతిథులు బయటకు రావడానికి మార్గం లేక గదుల్లోనే చిక్కుకుపోయారు. ప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే.. ఓ గదిలోని భార్యాభర్తలు బాత్‌రూమ్ డోర్ లాక్ అయిపోవడంతో బయటకు రాలేక లోపలే ఊపిరాడక విగతజీవులుగా మారారు. ఐదంతస్తుల ఉన్న ఈ ఇరుకైన హోటల్ భవనంలో మొత్తం 22 గదులు ఉన్నాయి. కానీ, ద్వారం మాత్రం ఒకటే ఉండడం, కిటికీలన్నీ శాశ్వతంగా మూసివేసి ఉండటం వల్ల మరణాల సంఖ్య భారీగా పెరిగింది. 2022 తర్వాత దేశ రాజధానిలో జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదంగా నమోదైన ఈ ఘటనపై పోలీసులు హోటల్ సిబ్బందితో పాటు ఇతరులను విచారిస్తున్నారు.

## న్యాయవాదులకు పూర్తి రక్షణ
## 'తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం-2026' అమలు



**మొదటిపేజీ తరువాయి -** న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి చట్టపరమైన భద్రత కల్పించే ఉద్దేశంతో రూపొందించిన "తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం, 2026"ను అధికారికంగా అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చట్టం అమలులోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాద వర్గాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేసుల వాదనల సమయంలో మరియు ఇతర వ్యక్తిగత కక్షల నేపథ్యంలో న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడటం, వారి ఆస్తులకు నష్టం కలిగించడం, లేదా వారిపై తప్పుడు కేసులు బనాయించడం లాంటి చర్యలను ఈ చట్టం కింద తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. విధి నిర్వహణలో ఉన్న న్యాయవాదులను భయభ్రాంతులకు గురి చేస్తే, ఈ కొత్త చట్టం ప్రకారం నిందితులపై కఠిన శిక్షలు మరియు భారీ జరిమానాలు విధించే అవకాశం ఉంది. ఈ చట్టం అమలుతో న్యాయవాదులు మరింత స్వేచ్ఛగా, నిర్భయంగా, మరియు నిష్పక్షపాతంగా తమ వృత్తిపరమైన బాధ్యతలను నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందని న్యాయ నిపుణులు మరియు బార్ కౌన్సిల్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఈఏసీ మీటింగ్ - దేశ ఆర్థికాభివృద్ధి వ్యూహాలపై చర్చ

**మొదటిపేజీ తరువాయి -** ప్రభావంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బీఐ) మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ సమావేశం జరగడం గమనార్హం.

భారత్ వృద్ధి పథం

కాగా, శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ కీలక ప్రకటనలు చేశారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, సప్లై చెయిన్ అంతరాయాలు ఉన్నప్పటికీ, రెపోరేటును 2.52 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో తాము తటస్థ వైఖరిని అవలంబిస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్ బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన తర్వాత, లిక్విడిటీ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటీ కింద రెపో రేటును మార్చకుండా 5.25 శాతం వద్దే ఉంచాలని ఎంపీసీ నిర్ణయించిందని చెప్పారు. దీని ప్రకారం, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉందని, కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్‌లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటికి తోడు మార్కెట్ ఒడుదొడుకులు లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే గతంలో వచ్చిన ఇలాంటి పరిస్థితులతో పోల్చితే, నేడు భారత్ మరింత పటిష్టంగా ఉందని, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న అవాంతరాలను మనదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వచ్చిన ఒక అవకాశంగా పాలసీదారులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

ఇంధన దిగుమతులు తగ్గించుకోవాలి!

పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, గత నెలలో ప్రధాని మోదీ భారత పౌరులకు 7 విజ్ఞప్తులు చేశారు. ప్రధానంగా దిగుమతి చేసుకునే ఇంధనంపై ఆధారపడడం తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించి, దేశ ఆర్థిక రక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. వీటితోపాటు ఇంటి నుంచి పనిచేయడం (వర్క్ ఫ్రమ్ హోమ్)కు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. కనీసం ఒక ఏడాదిపాటు విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే వాడాలని, వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్) వైపు మళ్లాలని, బంగారం కొనుగోళ్లను నియంత్రించాలని పేర్కొన్నారు. అంతేకాదు ముడి చమురు ధరల్లో వచ్చే ఒడుదొడుకులను తట్టుకోవడానికి, భారతదేశ రవాణా విధానంలో మార్పు రావాలని ప్రధాని మోదీ కోరారు. మెట్రో, ప్రభుత్వ రవాణా సౌకర్యాలను ఉపయోగించాలని, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వాహనాలు తప్పనిసరి అయినప్పుడు 'కార్ పూలింగ్' పద్ధతిని ఎంచుకోవాలని, వీలైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగాన్ని పెంచాలని సూచించారు. వస్తువుల రవాణా కోసం రైల్వే మార్గాలను వాడుకోవాలని అన్నారు.

అంచనాలను మించి

ఇదిలా ఉండగా, జూన్ 5న విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత ఆర్థిక వ్యవస్థ మార్కెట్ అంచనాలకు మించి రాణించింది. వార్షిక ప్రాతిపదికన వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (రియల్ జీడీపీ) వృద్ధిరేటు 7.8 శాతంగా ఉండగా, పూర్తి సంవత్సర వృద్ధి రేటు 7.7 శాతంగా నమోదు అయ్యింది. స్థిర ధరల ప్రకారం, 2025-26 నాలుగో త్రైమాసికంలో వాస్తవ జీడీపీ రూ.87.77 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.81.40 లక్షల కోట్ల కోట్ల కంటే చాలా ఎక్కువ. ఇక ప్రస్తుత త్రైమాసికానికి నామినల్ జీడీపీ రూ.94.65 లక్షల కోట్లుగా అంచనా.

## మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం. కేవలం సంపద సృష్టించడమే కాకుండా, సృష్టించిన సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంపిణీ చేసి, సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయికి చేరేలా ఈ అభివృద్ధి నమూనాను రూపొందించారు. ఈ బృహత్తర ప్రణాళిక ప్రకారం రాష్ట్ర సమతుల్య వృద్ధి కోసం మొత్తం తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక మండలాలుగా విభజించారు. ప్రధాన నగర పరిధిలోని ప్రాంతాన్ని 'కేంద్ర నగర ఆర్థిక మండలం' కింద పరిగణించి, దీనిని పూర్తిగా సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, మరియు సేవా రంగాల కేంద్రంగా తీర్చిదిద్దుతారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దీనిని కాలుష్య రహిత నగరంగా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇక నగర శివార్లను 'నగర శివారు ఆర్థిక మండలం' కింద భారీ తయారీ రంగాలు, వైమానిక, రక్షణ మరియు ఔషధ పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేస్తారు. మరోవైపు, గ్రామీణ ప్రాంతాలను 'గ్రామీణ వ్యవసాయ ఆర్థిక మండలం' కింద విభజించి వ్యవసాయం, శీతల గిడ్డంగుల సముదాయాలు, ఆహార శుద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్ది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. మౌలిక సదుపాయాల పరంగా చూస్తే, అంచనాలకు మించి పెరుగుతున్న జనాభా మరియు రవాణా అవసరాల కోసం బృహత్తర ప్రాజెక్టులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సుమారు 360 కిలోమీటర్ల పొడవైన ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణాన్ని, దానితో పాటు ప్రతిపాదిత ప్రాంతీయ వలయ రైల్వేను వేగవంతం చేయనున్నారు. నగర శివార్లకు వేగవంతమైన రవాణా వ్యవస్థను విస్తరించనున్నారు. అలాగే, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న మూసీ నదిని గోదావరి నదితో అనుసంధానం చేసి ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడంతో పాటు, నగరానికి వరద ముప్పు లేకుండా భారీ ప్రక్షాళన చేయనున్నారు. ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజిక వృద్ధికి, యువత సాధికారతకు ఈ దార్శనిక పత్రంలో పెద్ద పీట వేశారు. 'మహిళా అభ్యున్నతి' కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాలకు భారీగా నిధులు, వ్యాపార శిక్షణ అందించి రాష్ట్రంలో కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. భవిష్యత్తులో సాంకేతిక విప్లవం వల్ల ఉపాధి అవకాశాలు సన్నగిల్లకుండా, యువతకు ఆధునిక నైపుణ్యాలు నేర్పించేందుకు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాలను స్థాపిస్తున్నారు. వీటికి తోడు అసంఘటిత రంగ కార్మికులు, రోజువారీ ఒప్పంద కార్మికుల సామాజిక రక్షణ కోసం ప్రత్యేక భద్రతా చట్టాలను తీసుకురానున్నారు.

## సర్వే చేస్తాం... తేడాగా ఉన్నవాళ్లను వదిలించుకుంటాం

**మొదటిపేజీ తరువాయి -** 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రజలతో మంచిగా ఉంటున్నాం, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం, సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్నాం. అన్నింటికీ మించి ఆత్మవిమర్శ చేసుకుంటున్నాం. అందుకే ఓటమి మన దరికి చేరదు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వారిని, తేడాగా ఉన్నవారిని వదిలించుకోవడానికి వెనుకాడను" అని స్పష్టం చేశారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచిస్తూ, మంగళగిరి నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపారు. "మంగళగిరిలో పార్టీ గెలిచి చాలా కాలమైంది. 2019లో లోకేష్ ఓడినా పట్టు వదలకుండా పనిచేసి, 2024లో అద్భుత విజయం సాధించారు. ఇప్పుడు ఆ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారు. అందరూ లోకేష్‌లా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మంచి సంకల్పంతో పనిచేస్తే దానికి తగ్గ వాతావరణం దానంతట అదే ఏర్పడుతుందని, 'ది సీక్రెట్' పుస్తకాన్ని ప్రతి కార్యకర్తా చదవాలని సూచించారు.

### 'గొడ్డలి పార్టీ' చేతులెత్తేసింది

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మద్యపానం నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలిచ్చి 'గొడ్డలి పార్టీ' చేతులెత్తేసింది. వారు చెప్పినవి చేయకపోగా, మేం నిర్వహిస్తున్న డీఎస్సీ-2025పై బురదజల్లారు. వివేకా హత్య విషయంలో ఎలా దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారో, డీఎస్సీ విషయంలోనూ అదే ప్రయత్నం చేశారు. కానీ మేం ఆధారాలతో సహా కౌంటర్ ఇవ్వడంతో వారు డిఫెన్స్‌లో పడ్డారు. ఫేక్ రాజకీయాలు చేయడమే గొడ్డలి పార్టీ సిద్ధాంతం" అని ఆయన విమర్శించారు. తాము అధికారంలో ఉన్నందున సహనంతో ఉంటామని, అయితే ప్రతిపక్షం ఆగడాలు శ్రుతి మించితే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "కూటమిగా వెళ్లాం కాబట్టే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచాం. ఓట్లు చీలకూడదనే బీజేపీతో పొత్తులో ఉన్నా టీడీపీతో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కొనసాగించాలి" అని సూచించారు.

"యుద్ధాన్ని గెలిపించే బాధ్యత నాది, నాతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత మీది. రాష్ట్రంలోని ప్రతి బూత్‌లో గతానికి మించి ఓట్లు రావాలి" అని శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గడప గడపకు వెళ్లి వివరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు గుర్తు చేయాలని ఆదేశించారు.

## డ్రోన్ దాడులు జరిగినా వెనక్కి తగ్గలేదు..
## రష్యా సదస్సులో నిబద్ధత చాటుకున్న లోకేష్

**మొదటిపేజీ తరువాయి -** ఎకనామిక్ ఫోరం ప్రారంభానికి ముందు జరిగిన ఈ డ్రోన్ దాడులతో నగరం చుట్టూ హై-సెక్యూరిటీ అలర్ట్ ప్రకటించారు. ఆ సమయంలో లోకేష్, పలువురు పెట్టుబడిదారులతో సమావేశాల కోసం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలోనే ఆయనకు దాడుల గురించి సమాచారం అందింది. దీంతో భద్రతాపరమైన సమీక్షలు జరిగాయి. అయినప్పటికీ లోకేష్ వెనక్కి తగ్గలేదు. ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం సదస్సుకు హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగుతున్న తరుణంలో, ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, వాటిని నిలబెట్టుకునే విశ్వసనీయత చాలా ముఖ్యం. ఇది కేవలం ప్రదర్శన కోసం తీసుకున్న నిర్ణయం కాదని, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే దృఢ సంకల్పంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భద్రతా హెచ్చరికల నడుమ సదస్సుకు చేరుకున్న లోకేష్, తన పర్యటనను యథావిధిగా కొనసాగించారు. పలువురు ఇన్వెస్టర్లు, వ్యాపార దిగ్గజాలతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలను వివరించారు. డ్రోన్ దాడుల వార్తలు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసినా, ఏపీ ప్రగతికి అంతరాయం కలగకూడదనే సంకల్పంతో లోకేష్ ముందుకు సాగారు.

## అన్నామలై కొత్త ఉద్యమం...
## 24 గంటల్లో 14 లక్షల మంది చేరిక!

**మొదటిపేజీ తరువాయి -** నూతన రాజకీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రారంభించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే సుమారు 14 లక్షల మంది ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం గమనార్హం. గత కొంతకాలంగా పార్టీ రాష్ట్ర వ్యూహాల విషయంలో అధిష్ఠానంతో విభేదిస్తున్న అన్నామలై, చివరకు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు. తన రాజీనామా లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు పంపగా, ఆయన దానిని నిన్న ఆమోదించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్ల తనకు అమితమైన గౌరవం ఉందని, అయితే పార్టీని మరింత ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నామలై తన లేఖలో పేర్కొన్నారు. 'సింగం'గా గుర్తింపు పొందిన ఆయన, 2020లో సివిల్ సర్వీసెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. రాజకీయల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే, 37 ఏళ్ల వయసులో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రికార్డు సృష్టించారు. 'వియ్ ది లీడర్స్' ఉద్యమం ద్వారా తమిళనాడులో వారసత్వ, వ్యక్తిపూజ రాజకీయాలకు స్వస్తి పలికి, సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని అన్నామలై ప్రకటించారు. విద్య, ఆరోగ్యం, యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని తెలిపారు. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాల స్ఫూర్తితో ఈ ఉద్యమాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. అన్నామలైకి మద్దతుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్‌తో సహా పలువురు కీలక నేతలు కూడా బీజేపీని వీడారు. ఈ నూతన ఉద్యమం రానున్న లోక్‌సభ ఎన్నికల నాటికి పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా ఆవిర్భవించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..
## దక్షిణ కోస్తా, రాయలసీమకు అలర్ట్



**మొదటిపేజీ తరువాయి -** రాబోయే కొన్ని రోజుల్లో ఇవి దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతమంతటా విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గత రెండు, మూడు రోజులుగా ఇప్పటికే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. అయితే రుతుపవనాల రాకతో రాబోయే వారంలో ఏపీవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గత కొన్ని రోజులుగా జనాలను హడలెత్తించిన భానుడి భగభగలు తగ్గి, ఉష్ణోగ్రతలు ఈ వర్షాలతో అదుపులోకి రానున్నాయి. మరోవైపు రుతుపవనాల ప్రవేశంతో రైతన్నల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడితే, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సాగు పనులు.. ముఖ్యంగా వరి నారుమళ్లు, నాట్లు వేసే ప్రక్రియ ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 'హైడ్రా' విస్తరణ
## : అక్రమ కట్టడాలపై ప్రభుత్వ ఉక్కుపాదం

**మొదటిపేజీ తరువాయి -** ప్రభుత్వ ఆస్తులను, జలవనరులను కాపాడేందుకు ప్రభుత్వం ఈ బృహత్తర అడుగు వేస్తోంది. ఈ విషయాన్ని కమిషనర్ రంగనాథ్ అధికారికంగా స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను కూల్చివేయడంలో 'హైడ్రా' ఇప్పటికే మెరుగైన ఫలితాలు సాధించిందని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమణదారుల నుంచి విడిపించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఆక్రమణలకు పాల్పడే వారెంతటి వారైనా సరే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అమరావతి రాజధాని పనుల్లో వేగం
## : ముమ్మరంగా పొదల తొలగింపు మరియు సన్నాహాలు

**మొదటిపేజీ తరువాయి -** ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, తక్షణ చర్యలు మొదలుపెట్టారు. సచివాలయం, శాసనసభ, ఉన్నత న్యాయస్థానం, మరియు అధికారుల నివాస సముదాయాల వద్ద గతంలో సగంలో ఆగిపోయిన పనులను వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏళ్లుగా పనులు నిలిచిపోవడంతో ఆయా నిర్మాణ ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, భారీ పొదలను యంత్రాల సహాయంతో తొలగించే పనులు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. పనుల పునఃప్రారంభంపై పాత గుత్తేదారులతో అధికారులు ఇప్పటికే చర్చలు జరుపుతున్నారు. గతంలో నిలిచిపోయిన బకాయిల సమస్యలను పరిష్కరించి, వీలైనంత త్వరగా రాజధాని భవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చేలా నూతన ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## సొంత పార్టీ మంత్రులను కూడా వదల్లేదు
## : ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంపీ చామల సంచలన వ్యాఖ్యలు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చిన చామల**

**. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం**

**ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా శిక్ష పడుతుందని జోస్యం**



తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నేడు సిట్ ఎదుట హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న ఆయన ఫోన్... జులై 30 నుంచి ఎన్నికలు ముగిసే వరకు అక్రమంగా ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించి, బాధితుడిగా ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. విచారణ అనంతరం చామల మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల వ్యూహాలు పసిగట్టేందుకు, కాంగ్రెస్ ముఖ్య నేతల సంభాషణలు వినేందుకు ఈ ట్యాపింగ్ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా, కేసీఆర్ కేవలం ప్రతిపక్షాలనే కాక.. అధికారం కోసం సొంత పార్టీ మంత్రులు, నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని, అందులో మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్ కూడా ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీకి వెళ్లేవారిని ముందుగానే గుర్తించి బెదిరించారని దుయ్యబట్టారు. ఈ అక్రమ ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా కఠిన శిక్ష పడుతుందని జోస్యం చెప్పారు.

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డికి తీవ్ర అస్వస్థత

**నిమ్స్ లో చికిత్స పొందుతున్న నర్సింహారెడ్డి**

**పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**




**వలిగొండ జూన్ 6 (వార్తా వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా గత 20 రోజుల నుండి నిమ్స్ దవాఖానలో డైరెక్టర్ డా.బీరప్ప పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న కొమ్మిడి నర్సింహారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యారు. నర్సింహారెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందనే విషయం తెలుసుకున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కొమ్మిడి నర్సింహారెడ్డినీ పరామర్శించి నిమ్స్ డాక్టర్లతో పాటు కుటుంబ సభ్యులతో చర్చించారు.

## ప్రజా పాలన గ్రామసభలను సందర్శించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి




**వలిగొండ జూన్ 6 (వార్తా వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు జూన్ 4, 6, 8 మరియు 10 తేదీలలో జరగనున్న నేపథ్యంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీ జలందర్ రెడ్డి నేడు నాతాళ్ళగూడెం, వలిగొండ, దాసిరెడ్డిగూడెం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమైన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అలాగే ఆయా పథకాల అమలు తీరును సమీక్షించి, లబ్ధిదారులు పొందిన ప్రయోజనాలపై ఆరా తీశారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను తెలుసుకుని సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు పంట అవశేషాల (స్టబుల్) దహనాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. అలాగే గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా సదుపాయాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీ దశరథ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ యుగందర్, మండల పంచాయతీ అధికారి శ్రీమతి వై. ప్రేమలత, మండల విద్యాశాఖ అధికారి శ్రీ భాస్కర్, ఏపీఓ శ్రీ పరశురాములు తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అలాగే ఏపీఎం, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ఇరిగేషన్ శాఖల సహాయ ఇంజినీర్లు కూడా హాజరయ్యారు. సంబంధిత గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సభల విజయవంతమైన నిర్వహణకు తమ సహకారాన్ని అందించారు. గ్రామ సభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాలపై తమ అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సంగెం భీమలింగశీ ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి





**వలిగొండ జూన్ 6 (వార్తా వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలోని భీమలింగం ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. భీమలింగేశ్వ ర స్వామి దేవాలయం నిర్మాణం కోసం ఇప్పటికే 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, దేవాలయం నిర్మాణం, సమీపంలో బ్రిడ్జి నిర్మాణం 50 కోట్లు ఆ ప్రాంతం అభివృద్ధి చేసుకోవటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తా అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మూసి ప్రక్షాళన చేసి , ఆలయ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని, అన్నారు. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రం గా తీర్చి దిద్దుతామని అంతకు మునుపు స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. భీమలింగం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ & బి ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు,ఆర్కిటెక్ట్ మరియు ఇతర సిబ్బంది,మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ లావణ్య శంకర్ గౌడ్



**వలిగొండ జూన్ 6 (వార్తా వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదినోత్సవం సందర్భంగా రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల్ నాయకులు మహమ్మద్ జానీ ఎన్ ఎస్ యు ఐ బోనగిరి టౌన్ సెక్రటరీ మమ్మద్ అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**మల్కాజ్గిరి రీజియన్ ఈడీకి వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్**



**కాప్రా , జూన్ 6 (వార్తా వేకువ)** : మీర్పేట్ హెచ్ బి డివిజన్ కాలనీ పరిధిలో నెలకొన్న మంచినీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ శనివారం హైదరా బాద్ మెట్రోపాలిటన్ మంచినీటి సరఫరా మరియు సివరేజ్ బోర్డు (హెచ్ ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) మల్కాజ్గిరి రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. పంకజను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, ఓల్డ్ మీర్పేట్, శాంతినగర్, అన్నపూర్ణ కాలనీ, నరసింహనగర్, న్యూ నరసింహనగర్, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో గతంలో ఉన్న జనాభా ఆధారంగా ఏర్పాటు చేసిన మంచినీటి పైపులైన్లు ప్రస్తుతం పెరిగిన జనాభా అవసరాలకు సరిపోవడం లేదని ఆయన వివరించారు. ఇటీవల కాలంలో మేఫ్లవర్ పార్క్, మేఫ్లవర్ గ్రాండే, రహేజా అపార్ట్‌మెంట్స్, గుల్మోహర్ గేటెడ్ కమ్యూనిటీ వంటి భారీ నివాస సముదాయాలు ఏర్పడటంతో పాటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పరిశ్రమలు విస్తరించడంతో నీటి వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు.ప్రస్తుతం సుమారు 17,500 కుటుంబాలు ఈ నీటి సరఫరా వ్యవస్థపై ఆధారపడి ఉన్నాయని, వేసవి కాలంలో నీటి ఒత్తిడి తగ్గిపోవడం, కొన్ని ప్రాంతాల్లో సరఫరా పూర్తిగా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంబంధిత సర్వీస్ రిజర్వాయర్ల ఇన్‌టేక్ సామర్థ్యాన్ని పెంచి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా మౌలిక వసతులను బలోపేతం చేయాలని కోరారు.వేసవి కాలంలో అంతరాయం లేని తాగునీటి సరఫరా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఈడీ ఎస్. పంకజను ప్రభుదాస్ విజ్ఞప్తి చేశారు.

# ధరల పెరుగుదలపై సీపీఐ ఆందోళన.. జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి

**నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్**

**- ఈసీఐఎల్‌లో గోడ పత్రిక విడుదల**



**కాప్రా, జూన్ 6 (వార్తా వేకువ)** : కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన సీపీఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో ధరల పెరుగుదల, ప్రజా సమస్యలపై గోడ పత్రికను విడుదల చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్. బోస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు, విద్యా--వైద్య ఖర్చులు రోజురోజుకూ పెరుగుతూ ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను విస్మరించి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నాయని విమర్శించారు. ధరల నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను అదుపులోకి తీసుకురావాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువులపై ధరల నియంత్రణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 10న ఉదయం 11 గంటలకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ నిరసన ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సమితి పిలుపునిచ్చింది. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, డీజీ. సాయిలు గౌడ్, ఎస్. శంకర్ రావు, కల్లూరు ధర్మేంద్ర, కె. స్వామి, రచ్చ కిషన్, సత్యప్రసాద్, యాదయ్య, నిమ్మల నర్సింహ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న అశ్విన్‌కు ఎమ్మెల్యే పరామర్శ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన బండారు



**కాప్రా, జూన్ 6 (వార్తా వేకువ)** : కాప్రా నివాసి, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ (సీఈఎస్ఎస్) చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు అశ్విన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శనివారం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అశ్విన్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయనకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి త్వరితగతిన కోలుకునేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, అశ్విన్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, లింగారెడ్డి రాజు గౌడ్ తదితరులు ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ముష్యం శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే బండారి సూచన



**కాప్రా, జూన్ 6 (వార్తా వేకువ)** : ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చే లక్ష్యంతో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిగా ముష్యం శ్రీనివాస్‌ను నియమించారు.నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ముష్యం శ్రీనివాస్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ముష్యం శ్రీనివాస్, పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముష్యం శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లబ్ధిదారులకు 38,42,408 కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 6 (వార్తా వేకువ)** : అశ్వాపురం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన మొత్తం రూ. 38,42,408 విలువ గల చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, చేతులు మీదుగా, మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం గల రైతు వేదికలో శనివారం, నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సూర్యప్రకాష్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్, ఎంపీవీ సూపరింటెండెంట్ పిచ్చేశ్వరరావు, ఆర్ఐ లీలావతి, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కోర్సా కృష్ణ, ఇర్పా కవిత, జిమ్మా ఝాన్సీ, కుంజా జాను, మడకం మూలమ్మ, పార్టీ నాయకులు లంకమల్ల కొండలరావు, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, ఎం.డి. షార్ఫుద్దీన్, వేముల విజయ్, కోలా శశికాంత్, రావులపల్లి నరసింహారావు, కుర్రం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య సంస్థల్లో అగ్నిభద్రతా నిబంధనలపై అధికారుల తనిఖీలు

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం**

**- అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి అని సూచన**




**కాప్రా, జూన్ 6 (వార్తా వేకువ)** : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాప్రా సర్కిల్ శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈసీఐఎల్, ఏఎస్ రావునగర్, అనుపురం, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లోని షాపింగ్ మాల్స్, హోటళ్లు, ఫంక్షన్ హాల్స్, గోదాములు తదితర వాణిజ్య సంస్థల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తప్పనిసరిగా అందుబాటులో ఉంచాల్సిన అగ్నిమాపక పరికరాలు, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై యజమానులకు అవగాహన కల్పించారు. వ్యాపార సంస్థల్లో అగ్నిభద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు సూచించారు.కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీంద్రసాగర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ తెలిపారు. ప్రతి వాణిజ్య, వ్యాపార స్థలంలో అగ్నిమాపక పరికరాలు, అత్యవసర భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తుల్జా సింగ్, జవాన్లు రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పీఎం శ్రీవిద్య కేంద్రాలను రద్దు చేసి అంగన్‌వాడీలకు అప్పగించాలి



**కాప్రా, జూన్ 6 (వార్తా వేకువ)** : ప్రీ-ప్రైమరీ పీఎం శ్రీవిద్య కేంద్రాలను వెంటనే రద్దు చేసి వాటిని అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి పి. శివరాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అల్వాల్ ప్రాజెక్టు సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు ఎసరు పెట్టే విధంగా ప్రీ-ప్రైమరీ పాఠశాలలు, పీఎం శ్రీవిద్య కేంద్రాలను ప్రవేశపెడుతోందని విమర్శించారు.అంగన్‌వాడీలకు నష్టం కలిగించే ఈ విధానాలను అమలు చేయకుండా, ప్రీ-ప్రైమరీ మరియు పీఎం శ్రీవిద్య కేంద్రాల నిర్వహణ బాధ్యతలను అంగన్‌వాడీలకే అప్పగించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆదేశాలను అనుసరించడం వల్ల అంగన్‌వాడీ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 30 నుంచి 40 సంవత్సరాలుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ భద్రతకు ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 4,131 పీఎం శ్రీవిద్య కేంద్రాలను వెంటనే రద్దు చేసి, వాటిని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుజాత, మంజు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీవిద్య కేంద్రాలను రద్దు చేసి అంగన్వాడీలకే అప్పగించాలి



**మేడ్చల్, జూన్ 6 (వార్తా వేకువ):** ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య కేంద్రాలను వెంటనే రద్దు చేసి వాటి నిర్వహణను అంగన్వాడీలకే అప్పగించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు జి. సునీత డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి (డబ్ల్యూడబ్ల్యూఓ)కి శనివారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ పాఠశాలలు, పీఎం శ్రీవిద్య కేంద్రాలను ప్రవేశపెట్టడం ద్వారా అంగన్వాడీ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేకంగా ఈ కేంద్రాలను నిర్వహించకుండా వాటిని అంగన్వాడీల పరిధిలోనే కొనసాగించాలని కోరారు. ముప్పై నుంచి నలభై సంవత్సరాలుగా సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ భద్రతకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు, పీఎం శ్రీవిద్య కేంద్రాలు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్య కేంద్రాలను అంగన్వాడీలకే అప్పగించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల ఉనికికి ప్రమాదంగా మారిన 4,131 పీఎం శ్రీవిద్య కేంద్రాలను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## దుకాణదారులు రోడ్ల పక్కన ఫుట్ పాత్ లను ఆక్రమించవద్దు,

**ఎంపీఓ,వెంకటేశ్వరరావు , సర్పంచ్ మాధవరావు**



**భద్రాద్రి జిల్లా జూన్ 6 (వార్తా వేకువ)** : పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఆదేశాల మేరకు, మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ, సుందరీ కరణ కార్యక్రమంలో, భాగంగా రైల్వే గేట్ నుండి జూనియర్ కాలేజ్, వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి రోడ్డు పక్కన గల సైడ్ డ్రైనేజీలను, దగ్గరుండి శుభ్రం చేయిస్తున్న, సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు ,ఈ సందర్భంగా,ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు, ప్రధాన రహదారుల పైకి గాని ఫుట్ పాత్ లను ఆక్రమించవద్దని దుకాణదారులకు సూచించారు .ఈ సందర్భంగా సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ మాట్లాడుతు ఎమ్మెల్యే, ఆదేశాల మేరకు జరుగుతున్నటువంటి పంచాయతీ సుందరీకరణకు పంచాయతీలో ప్రజలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీలు మరియు దుకాణదారులు సహకరించాలని విజ్ఞప్తి చేసినారు. అలాగే పాదచారులు నడిచేందుకు ఫుట్ పాత్ సక్రమంగా ఉంటే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సైతం ఉపయోగకరంగా,అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చారీ, ఎండి యాకూబ్ అలీ, భాగం రవి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 6 (వార్తా వేకువ)** : పినపాక నియోజకవర్గ ప్రజలకు గృహ కల సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహాలలో శనివారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు చింతలపూడి సుకన్య, గన్నారపు రాజేశ్వరి (2వ వార్డ్ మెంబర్), సోడే సుభద్ర, పోడియం కుమారి, నాగుల నాగలక్ష్మి, మన్నెం సత్యవాణి నూతన గృహాలలో గృహప్రవేశం నిర్వహించగా, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాలరావు, హౌసింగ్ ఏ ఈ, ఉదయ్, సెక్రటరీ వేణుప్రియ, జిపిఓ, చిరంజీవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు సబ్కా పిచ్చయ్య, మచ్చా నరసింహ రావు, కోర్సా కృష్ణా, మరియు నాయకులు లంకమల్ల కొండలరావు,సోడే వెంకటేశ్వర్లు, ఆవుల రవి, తెల్లం వీరభద్రం,షార్ఫుద్దీన్, తూము పెద్ద వీరరాఘవులు, బారాజు సంపత్, కురం నరసింహా రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో యోగాను అంతర్భాగంగా చేసుకోవాలి

**యోగాంధ్ర విజయవంతానికి మాస్టర్ ట్రైనర్లే కీలకం**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు** : ప్రతి పౌరుడు తమ దైనందిన జీవితంలో యోగా సాధనను అంతర్భాగంగా చేసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండగలరని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ లో భాగంగా నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ ల కు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలను యోగా సాధన వైపు ఆకర్షించి, ఆరోగ్యకర జీవనశైలిని అలవరచుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మాస్టర్ ట్రైనర్లపై ఉందన్నారు. శిక్షణ కార్యక్రమానికి సమయం తక్కువగా ఉన్నప్పటికీ మాస్టర్ ట్రైనర్లు క్రమశిక్షణతో, అంకితభావంతో పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లు తప్పనిసరిగా హాజరై సంపూర్ణంగా శిక్షణ పొందాలన్నారు. సదరు కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయి ట్రైనర్లకు సమర్థవంతంగా అందించి, యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందుతుందని తెలిపారు.కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, యోగాంధ్ర ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డా.అమర్నాథ్, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.చంద్రిక, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, డిప్యూటీ డీఈఓ శ్రీధర్ బాబు, ఎంఈఓలు అబ్దుల్ రహిమాన్, నాగరాజు, ఆదం భాష, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణ, జిల్లా యోగా సంఘం కార్యదర్శి మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీవితాంతం పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడు చంద్ర రాజేశ్వరరావు



**కర్నూలు** : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓర్వకల్ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ అగ్ర నాయకులు చంద్ర రాజేశ్వరరావు గారి 112వ జయంతి నీ జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా కామ్రేడ్ చంద్రరాజేశ్వర రావు గారి చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి సుధాకర్లు లు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు జీవితాంతం పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడని చంద్ర రాజేశ్వరరావు భావజాలం మరింత ప్రాసంగికంగా మారిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు సిపిఐ నాయకులు ఆవుల రాజు కొందరుపాడు సిపిఐ నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలి

**అఖిల భారత బి.సి. రిజర్వేషన్ల పోరాట సమితి**



**కర్నూలు** : కర్నూల్ నగరంలోని అఖిల భారత బిసి రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. అఖల భారత బిసి. రిజర్వేషన్ల పొరాటసమితి జాతీయ అధ్యక్షులు, హైకొర్టు న్యాయవాది కె. పి.అభిరామ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య, బిసి. ఆర్ పి ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది బేతపల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక విజ్ఞప్తులు చేయడం లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ లాంటి చట్టసభల్లో,అన్ని రంగాల్లో 50% రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. దానికి అనుగుణంగా రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడ్వకేట్ రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణలో చట్టం అమలులోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, కర్నూలు జిల్లా కేంద్రంలో హైకోర్టు బెంచ్ ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. పైన తెలిపిన అన్ని డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో బిసి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి, ప్రత్యక్ష కార్యచరణకు పూనుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# వ్యర్థాల విభజనతో ప్రజారోగ్యం - పర్యావరణ పరిరక్షణ

**'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో కలెక్టర్, డాక్టర్ ఏ.సిరి**

**ప్రజలు ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేయాలి**

**బల్క్‌వేస్ట్ జనరేటర్లు వద్ద వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ కేంద్రాలు తప్పనిసరి**

**కర్నూలు** : నగర ప్రజలు తమ ఇంటి వద్దే వ్యర్థాలను తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక (హానికర) వ్యర్థాలుగా వేర్వేరుగా విభజించి అందించడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి తెలిపారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో వారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్డీవో సందీప్‌తో కలిసి ఆమె ఇంటి వద్దే వ్యర్థాల విభజనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బిర్లా కాంపౌండ్‌లో బల్క్ జనరేటర్ వద్ద ఉన్న వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ కేంద్రాన్ని, గార్గేయపురం డంప్‌యార్డులో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించారు. మద్దూర్ నగర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం ఉత్పత్తి వద్దే వ్యర్థాల విభజనపై స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక వ్యర్థాలను నాలుగు వర్గాలుగా వేరు చేసి నగరపాలక సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను కలిపి ఇవ్వడం వల్ల పునర్వినియోగం, శాస్త్రీయ నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుందని, విభజించి ఇవ్వడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణానికి ప్రతి కుటుంబం భాగస్వామి కావచ్చని పేర్కొన్నారు. అనంతరం ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు - 2026 పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం బిర్లా కాంపౌండ్‌లోని వాల్‌మార్ట్ (బల్క్ వేస్ట్ జనరేటర్) ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ), తడి వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్, ప్రమాదకర వ్యర్థాల నిల్వ కేంద్రం, పునర్వినియోగయోగ్య పొడి వ్యర్థాల నిల్వ కేంద్రాలను పరిశీలించారు. రోజుకు 100 కిలోలకుపైగా వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా తమ వద్దే వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగరపాలక పారిశుద్ధ్య విభాగ అధికారులు, సిబ్బంది ఇతర సంస్థలకు ఈ నమూనాలను చూపించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం వాల్‌మార్ట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గార్గేయపురం డంప్‌యార్డులోని విండ్రో కంపోస్టింగ్ యూనిట్లు, వర్మీ కంపోస్టింగ్ యూనిట్లు, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) కేంద్రాలను పరిశీలించారు. వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా కంపోస్టు తయారీ, పునర్వినియోగం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం నగరంలో అధిక మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్‌మెంట్లు, పెద్ద హోటళ్లు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు తదితర సంస్థలు తమ వద్దే వ్యర్థాలను ప్రాసెస్ చేసి కంపోస్టుగా మార్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రోజుకు 100 కిలోలకుపైగా ఘన వ్యర్థాలు ఉత్పత్తి చేసే బల్క్ వేస్ట్ జనరేటర్లు, 20 వేల చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన వ్యాపార సముదాయాలు, రోజుకు 40 వేల లీటర్లకు పైగా నీటిని వినియోగించే సంస్థలు ఈ నిబంధనల పరిధిలోకి వస్తాయని వివరించారు. తమ వద్ద ఉత్పత్తి అయ్యే తడి వ్యర్థాలను స్థానికంగానే కంపోస్టింగ్ చేయాలని, పొడి వ్యర్థాలను పునర్వినియోగానికి పంపించాలని, శానిటరీ, హానికర వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి నగరపాలక సంస్థకు అప్పగించాలని సూచించారు. ముఖ్యంగా



కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్‌లో మిగిలిపోయే ఆహార పదార్థాలను మురుగునీటి కాలువల్లో కలపకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక కంపోస్టింగ్ యూనిట్లు, వ్యర్థాల సేకరణ డబ్బాలు, రికార్డు నిర్వహణ రిజిస్టర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ఇంటి వద్దే చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి ఇవ్వడం, ప్రతి బల్క్ వేస్ట్ జనరేటర్ తమ వద్దే వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మాత్రమే స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, కాలుష్యరహిత కర్నూలు నగర నిర్మాణం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని, థర్డ్ పార్టీ రీసైక్లింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే ఈ వ్యవస్థను బల్క్ వేస్ట్ జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ప్రజారోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి - ఎస్ఎఫ్ఐ

**నిద్రపోతున్న విద్యాశాఖ అధికారులు**




**కర్నూలు** : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో మీడియాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్యకిషోర్, అంజి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన ఫీజు నియంత్రణ చట్టాలను తీసుకురావడం, పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంల అమ్మకాలను నిషేధించడం చేయడంలో విఫలమవుతుందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావట్లేదని ఆక్షేపించారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలే ప్రభుత్వాలను శాసిస్తున్నాయని మండిపడ్డారు. ప్రతీ సంవత్సరం ఇష్టారాజ్యంగా 25 నుంచి 50 శాతం ఫీజులు పెంచుతున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫీజు నియంత్రణ కమిటీ పటిష్ఠంగా అమలు చేశారు చేయాలని డిమాండ్ చేశారు. నగర విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా నిద్రపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే నగర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర నాయకులు యోగి, రమేష్, హరి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాకతో రాయలసీమకు మంచి రోజులు

**పారిశ్రామిక అభివృద్ధి దిశగా రాయలసీమ**

**రైజింగ్ రాయలసీమ- ఇండస్ట్రీ,ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్**

**కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా**



**కర్నూలు** : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయలసీమకు మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కడపలోని జెడ్పీ హాలులో రైజింగ్ రాయలసీమ- ఇండస్ట్రీ,ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీ.వీ.ఎన్ మాధవ్, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఎం.ఎల్.సి రామ్ గోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ ఈ రెండేళ్లలో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశామన్నారు. ఒక్క ప్రాంతమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. రెండేళ్లలో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్న ప్రతి కంపెనీతో నిరంతరం సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పెట్టుబడి గ్రౌండింగ్ అయ్యేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు తామంతా ఈ కంపెనీల గ్రౌండింగ్‌పై దృష్టి పెట్టామన్నారు. కడపలో జెఎస్‌డబ్ల్యూ స్టీల్ పరిశ్రమ త్వరలో ప్రారంభమవ్వనుందన్నారు. అనంతపురంలో ఇప్పటికే కియా పరిశ్రమ ఉందని, అది కూడా గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే తీసుకొచ్చామన్నారు. ఇప్పుడు ఏ.ఎం.సీ.ఏ ( అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాక్ట్ ఎయిర్‌క్రాఫ్ట్) ప్రాజెక్టు వచ్చిందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటవుతోందన్నారు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రియలన్స్ కన్స్యూమర్స్ ప్రాజెక్టు ఓర్వకల్లులో పూర్తయిందన్నారు. త్వరలోనే ఇది ప్రారంభమవుతుందన్నారు. ఇక కొప్పర్తి పారిశ్రామికవాడలో ఎన్నో పరిశ్రమలు వస్తాయని, రాబోయే పదేళ్లలో ఏపీ దేశంలోనే టాప్‌లో ఉంటుందన్నారు. దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. ఏపీపై పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెరిగిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో తాము ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఒక ఎకరానికి అనుమతి పొందాలన్నా క్యాబినెట్ ముందుకు వెళ్లాల్సి ఉండేదని, దీని వల్ల పారిశ్రామికవేత్తలకు పూర్తి ఇబ్బంది కలిగేదన్నారు. తాము వచ్చిన తర్వాత 50 ఎకరాల వరకు కింది స్థాయిలోనే అనుమతులు ఇచ్చే విధానం తీసుకొచ్చాం అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెడితే బాగుంటుందన్న నమ్మకం ప్రపంచ పారిశ్రామికవేత్తల్లో కలిగించామని మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు.

## స్టాక్ పాయింట్ ఆకస్మిక తనిఖీ



**కర్నూలు** : కర్నూలు అర్బన్ మండలంలోని దామోదరం సంజీవయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్టాక్ పాయింట్‌ను జిల్లా అబ్జర్వర్ సురేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కర్నూలు అర్బన్ మండలానికి కేటాయించిన 86,112 పాఠ్యపుస్తకాలు, 18,695 విద్యార్థుల యూనిఫామ్‌ల పంపిణీ పూర్తయినట్లు అధికారులు వివరించారు. పంపిణీ ప్రక్రియపై అబ్జర్వర్ సురేష్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతాం

**ప్రజలకు సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందుంటారు**

**కూటమి ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు**

**కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం**

**ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా**

**కర్నూలు** : ఐకమత్యంగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కడపలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆర్యవైశ్యులు ముందుండి సేవా కార్యక్రమాలు చేస్తారన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉండి బలం చూపించుకుంటేనే తగిన గౌరవం దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో 95 శాతం మంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. అందుకు తగ్గట్టుగానే సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యుడినైన తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఆయన తనపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్టుగా పరిశ్రమల శాఖకు పూర్తి న్యాయం చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కొలువైన పెనుగొండకు వాసవి పెనుగొండగా పేరు మార్చడం జరిగిందని, అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అంతేకాకుండా అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటైన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశుల్యలకు ఎలాంటి కష్టమొచ్చిన అండగా ఉంటానని చెప్పారు. ఇక పదవులు పొందిన వారందరూ కష్టపడి పనిచేయాలని మంత్రి టీజీ భరత్ గుప్తా సూచించారు. ఆర్యవైశ్యుల సంఘాలన్నీ కలిసి ఏడాదికి ఒకసారైనా మంచి కార్యక్రమం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విరజానంద స్వామిజీ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, పెనుగొండ సుబ్బరాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కడప జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు



బెస్తవేముల రామ్ మహేష్, మహాసభ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, సేవాదల్ అధ్యక్షులు శబరి వరప్రసాద్, యువజన విభాగ అధ్యక్షులు నాగరాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు కొప్పరపు రజినీ, ఆర్యవైశ్య సంఘం కడప అధ్యక్షులు వెంకట సతీష్ కుమార్, ప్రొద్దుటూరు అధ్యక్షులు రామ మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు.

## ముగిసిన గ్రంథాలయం వేసవి శిబిరం



**కర్నూలు** : ఆదిత్య నగర్‌లోని శాఖ గ్రంథాలయం కల్లూరు బ్రాంచ్‌లో నెల రోజులుగా నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ క్యాంపులో వ్యాసరచన క్రీడా పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం కొచ్చి తమకు నచ్చిన పుస్తకాలను చదువుకోవాలని సూచించారు.

# అధికారుల ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న విఆర్వో మహమ్మద్ ఉసేన్ అంటూ నినాదాలు

**కలెక్టర్ కార్యాలయం వద్ద మృతదేహంతో వీఆర్వోల ఆందోళన**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**






**కర్నూలు** :తన మరణానికి అధికారులే కారణం అంటూ సూసైడ్ లెటర్ రాసి విఆర్వో మహమ్మద్ ఉసేన్ ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లాలోని విఆర్వోలు, సచివాలయ ఉద్యోగస్తులంతా బంధువులతో కలిసి కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు మృతదేహంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ బయటికి రావాలంటూ ఆందోళన చేశారు. అధికారులు ఎంతసేపటికి స్పందించకపోవడంతో మృతదేహాన్ని రోడ్డుపైకి తీసుకువచ్చి రోడ్డును చుట్టుముట్టి బాధితులకు న్యాయం చేయాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్వో మహ్మద్ హుస్సేన్ ఆత్మహత్య అత్యంత విషాదకరమని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి అధికారుల ఒత్తిడిని భరించలేక ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు అత్యంత ఆందోళన కరమైనవి. ఆత్మహత్యకు ముందు ఆయన రాసిన లేఖలో అధికారుల ఒత్తిడే కారణమని పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించడం ఈ ఘటన తీవ్రతను సూచిస్తోంది. ఈ అంశాన్ని ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణించి, నిష్పాక్షికమైన మరియు పారదర్శకమైన విచారణను వెంటనే చేపట్టాలి. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు ఎవరైనా వారిపై చట్టపరమైన మరియు శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నకిలీ పోలీస్ అరెస్ట్

కేసు కొట్టేస్తామని రూ.5 లక్షల దోపిడీ

ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సూడో పోలీస్ అరెస్ట్

పీడీ యాక్ట్‌పై పలుసార్లు జైలుకు వెళ్లి వచ్చినా మారని తీరు

ఏకంగా ఐపీఎస్ అధికారిగా అవతారమెత్తి దగా

సస్పెండ్ అయిన కానిస్టేబుల్ ద్వారా పోలీస్ మెళకువలు

బాధితుడి ఫిర్యాదుతో వెలుగులోకి




గతంలో నకిలీ ఆర్మీ కల్నల్ అవతారమెత్తి జైలుకు వెళ్లాడు. రెండుసార్లు పీడీ యాక్ట్ కింద శిక్ష అనుభవించాడు. అతనిపై ఏపీలోని భీమవరంలో రౌడీ షీట్ కూడా ఉంది. అయినా అతడి తీరు మారలేదు. ఈసారి ఏకంగా ఐపీఎస్ అధికారిగా అవతారమెత్తి, సొంతంగా సూడో పోలీస్ వ్యవస్థనే ఏర్పాటు చేసి అమాయకులను బురిడీ కొట్టించడం ప్రారంభించాడు. చివరకు కూకట్‌పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్‌లో ఈ కిలాడీ దొంగ, అతని ముఠా గుట్టును రట్టు చేశారు. మరోసారి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది మే 18న కూకట్‌పల్లిలోని జయనగర్ నివాసి అయిన కావూరి పూర్ణచందర్ రావు అనే వ్యక్తి ప్రశాంత్‌నగర్ వైపు వెళ్తుండగా కొందరు వ్యక్తులు తమ కారుతో అడ్డగించారు. తాము పోలీసులమని, హర్యానాలో పూర్ణచందర్ రావుపై ఉన్న కేసుకు సంబంధించి అక్కడికే తీసుకెళ్తామని నమ్మబలికారు. అప్పటికే తనపై హర్యానాలో కేసు ఉండటంతో పూర్ణచందర్‌రావు కూడా ఏం మాట్లాడలేకపోయాడు. వెంటనే బలవంతంగా కారులో ఎక్కించుకుని నేరుగా సూర్యాపేటకు తరలించారు.కేసు తీవ్రతను చెప్పి భయపెట్టి, ఒక ఏటీఎం ద్వారా రూ.లక్ష నగదును డ్రా చేయించుకున్నారు. అంతటితో ఆగకుండా, తిరిగి హైదరాబాద్ తీసుకువస్తూ మార్గమధ్యంలో ఫోన్‌పేతో పాటు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా కూడా వసూలు చేశారు. ఇలా బాధితుడి నుంచి మొత్తం రూ.5.26 లక్షలు దండుకున్నారు. కూకట్‌పల్లి పరిధిలోకి వచ్చాక పూర్ణచందర్‌రావు మొబైల్ ఫోన్‌లోని సిమ్ కార్డులను తొలగించి, అతనికి ఒక సాధారణ మొబైల్ ఫోన్ ఇచ్చి వెళ్లిపోయారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.పూర్ణచందర్‌రావు ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. కూకట్‌పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. పాత నేరస్థుల వేలిముద్రలు, ముఖ కవళికలను గుర్తించే అత్యాధునిక సాంకేతికత ద్వారా నిందితులను గుర్తించారు. పక్కా సమాచారం మేరకు ప్రధాన నిందితుడు నాగరాజు రఘు వర్మగా గుర్తించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఏ2 యశ్వంత్ సింగ్ అలియాస్ రాహుల్, బిహార్‌కు చెందిన ఏ3 ప్రదీప్ కుమార్ మిశ్రా, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఏ4 సత్యభాన్ సింగ్ అలియాస్ ఠాకూర్‌ను నిజాంపేటలోని ఒక రూమ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఏ5 సునీల్ కుమార్, ఏ6 తంగెళ్లపల్లి నాగేంద్ర వర్మల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన నాగరాజు రఘు వర్మ ఏపీ తూర్పుగోదావరి జిల్లాకు చెందినట్లుగా పోలీసులు గుర్తించారు. ఇతడు 12 పేర్లతో నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించుకుని చలామణి అయ్యాడని దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఇతనిపై ఇప్పటికే వివిధ పోలీస్ స్టేషన్లలో 12 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హర్యానాకు చెందిన సునీల్ కుమార్ అలియాస్ ఫౌజీ అనే సస్పెండ్ అయిన కానిస్టేబుల్ ద్వారా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అంతర్గత మెళకువలను నాగరాజు తెలుసుకున్నాడు. అతనితో కలిసి ఒక వ్యవస్థీకృత నేర ముఠాను ఏర్పాటు చేశాడు. సునీల్ కుమార్ నేరాల్లో నేరుగా పాల్గొనకున్నా, నాగరాజుకు వెనకుండి పూర్తి స్థాయి సాంకేతిక సహాయం అందించినట్లు అధికారుల విచారణలో తేలింది."పూర్ణచందర్ రావుపై హర్యానాలో కేసు ఉన్న మాట వాస్తవమే. నాగరాజుకు చండీగఢ్‌లో సస్పెండ్ అయిన కానిస్టేబుల్ స్నేహితుడు ఉన్నాడు. అతడి ద్వారా హర్యానాలో కేసు ఉన్న స్టేషన్ అధికారి అనుకోకుండా నాగరాజును కలిశాడు. పోలీస్ అవతారంలో ఉన్న నాగరాజును నమ్మి పూర్ణచందర్ రావు కేసు గురించి చెప్పి, పరిష్కరించేందుకు సహాయం చేయాలని తెలిపాడు. అలా వీరికి పూర్ణచందర్ రావు కేసు గురించి తెలిసింది. నిందితుడిపై రెండుసార్లు పీడీ యాక్టు ప్రయోగించినా మారలేదు. ఏ రాష్ట్రానికి వెళ్తే అక్కడికి తగిన పోలీసు వేషధారణ, ఐడీ కార్డులు, స్టాంపులు ఏర్పాటు చేసుకున్నాడు" - కోటిరెడ్డి, కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ.నిందితుడు గతంలో ఎన్నిసార్లు జైలుకు వెళ్లి వచ్చినా, పీడీ యాక్ట్‌లు పెట్టినా రౌడీ షీటర్ నాగరాజు తన బుద్ధి మార్చుకోకుండా నకిలీ పోలీస్ వ్యవస్థతో సమాంతర సామ్రాజ్యం నడపాలని చూశాడని పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. నిందితుల నుంచి ఒక కంట్రీమేడ్ పిస్టల్, ఒక ఎయిర్ పిస్టల్, 2 గన్‌లు, పోలీస్ యూనిఫారాలు, హోదాలను సూచించే గ్రేడింగ్ స్టార్ సింబల్స్, నేరాలకు ఉపయోగించిన ఒక కారు, ఒక బైక్, నకిలీ లెటర్ ప్యాడ్‌లు, రబ్బర్ స్టాంపులు, బేడీలు, 10 మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## తనిఖీ చేయడమే పాపమైనట్లు అసభ్య వ్యాఖ్యలు

విజయవాడలో కేసు నమోదు

ఐపీఎస్ అధికారిణికీ తప్పని అసభ్య కామెంట్లు

విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు

ట్రావెల్స్ బస్సుల్లో భద్రత పై ట్రాఫిక్ డీసీపీ తనిఖీలు



విజయవాడ ట్రాఫిక్ డీసీపీపై ఫేస్‌బుక్‌లో అసభ్యకర కామెంట్లు చేసిన వారిపై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రావెల్స్ బస్సుల్లో భద్రత పై ట్రాఫిక్ డీసీపీ తనిఖీలు చేస్తున్న వీడియో పై ఈ అనుచిత కామెంట్లు చేశారు. తనిఖీ చేయడమే పాపమైనట్లు అసభ్య వ్యాఖ్యలు పెట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.ఇటీవల ప్రైవేటు ట్రావెల్స్ వరుస ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను పర్యవేక్షించేందుకు ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం మార్చి నెలాఖరులో అర్ధరాత్రి సమయంలో విజయవాడలో పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్సుల్లోని భద్రతా చర్యల గురించి తన సిబ్బందితో కలసి పరిశీలించారు.పలు బస్సుల్లో అగ్నిమాపక పరికరాలు లేకపోవడం, డ్రైవర్లు ఏకరూప దుస్తులు వేసుకోవడాన్ని గమనించిన డీసీపీ షిరీన్ బేగం వారిని నిలదీశారు. ఈ తనిఖీలకు సంబంధించిన వీడియోలను "ఏపీ స్మార్ట్ న్యూస్" ప్రతినిధి వారి ఫేస్‌బుక్‌లో ఏప్రిల్ 1న అప్లోడ్ చేశారు. అయితే, ఈ వీడియో కింద పలువురు మురికి వ్యాఖ్యలు పెట్టారు.నవీన్‌దేవ్, బి.నరసింహ బిఎన్ఆర్, ఎంపవన్ ఎంపవన్ అనే ఐడీల నుంచి ట్రాఫిక్ డీసీపీ పరువు, ప్రతిష్ఠలను దెబ్బ తీసేలా అసభ్యకర కామెంట్లు పెట్టారు. విధుల్లో ఉన్న ఆమె యూనిఫాం వేసుకోకుండా డ్రైవర్‌ను నిలదీయడమేంటని కామెంట్లు పోస్టు చేశారు. వీటి పై ఏపీ స్మార్ట్ న్యూస్ ప్రతినిధి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆయా ఫేస్‌బుక్ ఐడీలను ఉపయోగించే వారి సమాచారమివ్వాలని ఫేస్‌బుక్ సంస్థను కోరారు.

# ఏపీకి కొత్త విమానయాన దిశ

2026-31 విధానాన్ని ప్రకటించిన ప్రభుత్వం

"ఆంధ్రప్రదేశ్ విమానయాన విధానం-2026"ను ప్రకటించిన ప్రభుత్వం

మొదట విమానాశ్రయాల విస్తరణకు ప్రాధాన్యం

పెట్టుబడులు, ఉపాధి అవకాశాల విస్తరణ

సరుకు రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి



ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ విమానయాన విధానం-2026"ను ప్రకటించింది. 2026 నుంచి 2031 వరకు ఐదేళ్ల కాలానికి అమలులో ఉండే ఈ విధానానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 150 కిలోమీటర్ల పరిధిలో విమానాశ్రయ సదుపాయం అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించింది.ఈ విధానంలో అంతర్జాతీయ, దేశీయ, ప్రాంతీయ విమానాశ్రయాల విస్తరణకు అవకాశం కల్పించనున్నారు. అదే సమయంలో తక్కువ ఖర్చుతో కూడిన సాధారణ విమానాశ్రయాలు, జల విమానాశ్రయాలు (సీ ప్లేన్ బేస్‌లు), హెలిపోర్టుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన వాయు అనుసంధానం కల్పించడం ద్వారా ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలిగించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.సమీకృత విమానాశ్రయ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు వాయు సరుకు రవాణా (ఎయిర్ కార్గో) లాజిస్టిక్స్ సౌకర్యాలను కూడా విస్తరించనున్నారు. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల వేగవంతమైన రవాణాకు ఈ సదుపాయాలు ఉపయోగపడనున్నాయి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇవి కీలకంగా మారనున్నాయని పాలసీ పత్రంలో పేర్కొన్నారు.విమానయాన నైపుణ్య శిక్షణా కేంద్రాలు, ఏరోస్పేస్ తయారీ యూనిట్లు, నిర్వహణ-మరమ్మతు-ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో) సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే అభివృద్ధి చెందుతున్న ఆధునిక విమానయాన సాంకేతిక పరిజ్ఞానాలను ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని దేశానికి తూర్పు ముఖద్వారంగా, ప్రముఖ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది.విమానయాన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. భారీ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రోత్సాహకాల ప్రతిపాదనలను పరిశీలించనున్నారు. రాష్ట్రంలోని విమానయాన ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, పెట్టుబడిదారుల సహకారం, సమన్వయ ప్రక్రియల కోసం ఏకగవాక్ష విధానాన్ని అమలు చేయనున్నారు.విమానయాన విధానం అమలు, ప్రాజెక్టుల పర్యవేక్షణ, పెట్టుబడిదారులకు మద్దతు వంటి అంశాల కోసం ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్)ను నోడల్ ఏజెన్సీగా నియమించారు. ఈ విధానం ద్వారా ఆంధ్రప్రదేశ్ విమానయాన రంగంలో కొత్త అవకాశాలకు మార్గం సుగమం కానుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.కొన్నినెలల కిందట విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మరో విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో ప్రారంభమైన 'ఫ్లై91' సంస్థ ఉడాన్ పథకం ద్వారా అంచెలంచెలుగా ఎదిగి దక్షిణాది రాష్ట్రాల్లో విశేష విమాన సేవలు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి కొనియాడారు. ఈ నెల 17వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా 22 రాకపోకలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఆ సంస్థ నిర్వాహకులను అభినందించారు.త్వరలో దుబాయ్, వారణాసి, కొచ్చితోపాటు ఇతర సర్వీసుల రాకపోకలకు చర్యలు చేపడుతున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు జూన్ నాటికి పూర్తి చేసుకుని జులైలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కు తప్పిన ప్రమాదం

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పుట్టినరోజు

బర్త్ డే వేడుకకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిరిగి వెళుతున్న సమయంలో రెండో అంతస్తు నుంచి కిందకు పడిపోయిన లిఫ్ట్



మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఒక పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. కవ్వంపల్లి ఎక్కిన లిఫ్ట్ ఒక్కసారిగా రెండో అంతస్తు నుంచి కిందపడిపోయింది. ఆ సమయంలో లిఫ్ట్‌లో ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కూడా ఉన్నారు.ఆరెపల్లి మోహన్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు కవ్వంపల్లి సత్యనారాయణ వెళ్లారు. వేడుకలు ముగించుకుని భవనంలోని రెండో అంతస్తు నుంచి వారు లిఫ్ట్ ద్వారా కిందకు వస్తుండగా అకస్మాత్తుగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఆ లిఫ్ట్ ఒక్కసారిగా నేరుగా కిందకు పడిపోయింది.భారీ శబ్దానికి అక్కడున్న వారంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, అనుచరులు క్రాష్ అయిన లిఫ్ట్ తలుపులు తెరిచి లోపల ఉన్న ఇద్దరు నేతలను సురక్షితంగా బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రజాప్రతినిధులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో నాయకులు, కార్యకర్తలు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఒకే లిఫ్ట్‌లో ఇద్దరు వేర్వేరు పార్టీల నేతలు ఉండటం, ఈ ప్రమాదం జరగడం స్థానికంగా సంచలనంగా మారింది.

## కామారెడ్డి జిల్లాలో విషాదం

నదిలో దిగి ముగ్గురి మృతి

కామారెడ్డి జిల్లా మంజీరా నదిలో ఘోర ప్రమాదం

స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

మృతులు అనిత (40), పావని (14), శివాని (13)గా గుర్తింపు

ప్రమాదం నుంచి ఒకరిని సురక్షితంగా కాపాడిన స్థానికులు

ఎల్లమ్మ గుడికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లగా ఘటన



కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బాన్సువాడ మండల పరిధిలో శుక్రవారం జరిగింది.వివరాల్లోకి వెళితే.. పిట్లం మండలం మంగళ్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు బాన్సువాడ మండలం బుడిమి సమీపంలోని ఎల్లమ్మ ఆలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లారు. దర్శనం అనంతరం దగ్గరలోని మంజీరా నదిలో పుణ్యస్నానం చేసేందుకు దిగారు. అయితే, నీటి లోతు, ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వారు అదుపుతప్పి గల్లంతయ్యారు.వారి అరుపులు విన్న స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భాను ప్రసాద్ అనే వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగారు. కానీ, అప్పటికే అనిత (40), ఆమె కుమార్తెలు పావని (14), శివాని (13) నీట మునిగి మృతి చెందారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. ఒకే కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు మరణించడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గండిపేట భూముల కబ్జా కేసు

బొల్లా బ్రహ్మనాయుడును విచారిస్తున్న పోలీసులు

గండిపేట భూముల కబ్జా కేసులో బొల్లా బ్రహ్మనాయుడును ప్రశ్నిస్తున్న పోలీసులు

నిన్న కాంచీపురంలో బ్రహ్మనాయుడును అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరచనున్న పోలీసులు



హైదరాబాద్ గండిపేటలో ప్రభుత్వ భూములు కొట్టేసేందుకు యత్నించిన కేసులో అరెస్టైన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం తమిళనాడు రాష్ట్రం కాంచీపురంలో బొల్లా బ్రహ్మనాయుడును అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు అక్కడ స్థానిక కోర్టులో హాజరుపరిచారు. అనంతరం ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్ తీసుకొచ్చారు. ప్రస్తుతం సీపీ కార్యాలయంలో ఆయనను విచారిస్తున్నారు.నిమ్మల దశరథ్ కుటుంబంతో లావాదేవీలు, కుదిరిన ఒప్పందాలపై, వారి ఖాతాలకు ట్రాన్స్ఫర్ చేసిన కోట్ల రూపాయల నగదు పైనా పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వెల్ది రాధాకృష్ణ ద్వారా నకిలీ స్టాంపులు, నకిలీ జీవోల తయారీ పైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. రాధాకృష్ణకు బదిలీ చేసిన నగదు గురించి కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన వ్యక్తుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా బొల్లా బ్రహ్మనాయుడిని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. వారితో జరిపిన లావాదేవీలపై పూర్తి ఆధారాలతో విచారిస్తున్నారు. కడపకు చెందిన ఒక వైఎస్సార్సీపీ నేతతో ఉన్న లావాదేవీల విషయంపైనా బ్రహ్మనాయుడిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన తర్వాత రిమాండ్ రిపోర్టును సిద్ధం చేయనున్నారు. మధ్యాహ్నం తర్వాత బొల్లా బ్రహ్మనాయుడిని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరచడంతో పాటు రిమాండ్ రిపోర్టును దాఖలు చేయనున్నారు.రంగారెడ్డి జిల్లా గండిపేటలో సర్వే నంబర్ 18లో 104 ఎకరాల 25 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. 1954-55 ఖాస్రా పహాణీ రికార్డుల ప్రకారం అది పోరంబోకు కంచెగా నమోదై ఉంది. అందులో 9 ఎకరాల 28 గుంటల భూమిని కొట్టేసేందుకు నకిలీ జీవోలు సృష్టించారంటూ గండిపేట తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై గత నెలలో కేసు నమోదైంది. కేసు దర్యాప్తులో భాగంగా పలువురు నిందితుల్ని అరెస్ట్ చేసిన క్రమంలో బ్రహ్మనాయుడు పేరు తెరపైకి వచ్చింది. ప్రభుత్వ భూమిని కొట్టేసేందుకు బ్రహ్మనాయుడు, ఆయన సోదరుడు రమేశ్ కలిసి వెల్ది రాధాకృష్ణను ముందుంచి తతంగం నడిపించినట్లు పోలీసులకు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ కుట్రను అమలు చేసేందుకు బ్రహ్మనాయుడు దాదాపు రూ.12 కోట్ల మేర సమకూర్చినట్లు పోలీసులు గుర్తించారు.

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.

కొత్త ఫ్యాన్ కొనుగోలు

పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి





మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

## 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

## 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

## కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

## ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

## 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.



# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృధా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

**అర్థ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

# మీ అకౌంట్లోకి డబ్బులు వచ్చాయా

### జాగ్రత్తగా ఉండాలంటున్న ఎస్బిఐ

### కొత్తగా "జంప్డ్ డిపాజిట్ స్కామ్" - ఈ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి!

నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మారిన టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు అప్‌డేట్ అవుతూ రోజుకో కొత్త తరహా మోసానికి తెరలేపుతున్నారు. ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు కేటుగాళ్లు నయా ఫ్రాడ్స్‌తో ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఖరీదైన గిఫ్ట్‌లు, ఈకేవైసీ, ఓటీపీల పేరుతో మోసాలకు పాల్పడిన సైబర్ మాయగాళు ఇప్పుడు రూటు మార్చారు. ఇటీవల కొత్తగా "జంప్డ్ డిపాజిట్ స్కామ్" పేరుతో దోపిడీ పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ సంస్థ "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" తమ ఖాతాదారులను హెచ్చరించింది. ఈ తరహా మోసాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేసింది. ఇంతకీ, ఈ స్కామ్ ఎలా జరుగుతుంది ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. మీ బ్యాంకు అకౌంట్‌లోకి ఎవరైనా వ్యక్తులు అనుకోకుండా డబ్బు పంపితే, అది సాధారణ విషయంగా అనిపించవచ్చు. కానీ, అది మీ ఖాతాను ఖాళీ చేయడానికి సైబర్ నేరగాళ్లు పన్నిన ఒక పెద్ద మోసం కావచ్చు. ఈ క్రమంలోనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) "జంప్డ్ డిపాజిట్ స్కామ్" పేరిట జరుగుతున్న ఈ తరహా మోసాలపై తమ వినియోగదారులను అప్రమత్తం చేస్తోంది. సాంకేతిక లోపాలకంటే వ్యక్తుల నమ్మకం, ప్రవర్తనను ఆసరాగా చేసుకొని, డిజిటల్ చెల్లింపుల మోసాలు ఎలా రూపాంతరం చెందుతున్నాయో ఎస్‌బీఐ జారీ చేసిన ఈ హెచ్చరికలు స్పష్టం చేస్తున్నాయి.

ఈ స్కామ్ ఎలా జరుగుతుందంటే

ఎస్బిఐ తెలిపిన వివరాల ప్రకారం, ఈ స్కామ్ కొన్ని దశల్లో జరుగుతుంది.

ముందుగా మోసగాళ్లు బాధితుల అకౌంట్‌లోకి కొంతమొత్తంలో డబ్బు పంపుతారు.

ఆ తర్వాత బాధితులకు ఫోన్ చేసి లేదా మెసేజ్ పంపి, తాము పొరపాటున ఆ మనీ మీకు సెండ్ చేశామని నమ్మిస్తారు.

అంతేకాదు, అలా ఫోన్ చేసినప్పుడు వాళ్లు చాలా మర్యాదగా లేదా అత్యవసర పరిస్థితిలో లేదా తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు నటిస్తూ, ఆ నగదును వెంటనే తిరిగి సెండ్ చేయాలని అభ్యర్థిస్తారు.

ఈ క్రమంలోనే బాధితులను డైరెక్ట్‌గా మనీ సెండ్ చేయమని అడగకుండా, మోసగాళ్లు ఖూ× ద్వారా "కలెక్ట్ రిక్వెస్ట్" లేదా పేమెంట్ అప్రూవల్ లింక్ పంపి దానికి డబ్బులు పంపమని చెబుతారు.

అప్పుడు బాధితులు కేవలం పొరపాటున వచ్చిన మనీ రిటర్న్ చేస్తున్నామని భావించి ఆ రిక్వెస్ట్‌ను యాక్సెప్ట్ చేస్తారు.

అలా యాక్సెప్ట్ చేసిన ట్రాన్సక్షన్ నిజానికి వారు ఊహించిన దానికంటే చాలా ఎక్కువ మొత్తానికే జరిగి, బాధితులు ఆర్థికంగా భారీగానే నష్టపోతారని హెచ్చరిస్తున్నారు ఎస్‌బీఐ అధికారులు.

అంతేకాదు, బాధితులు ఎలాంటి వివరాలు చెక్ చేసుకోకుండా, వేగంగా స్పందించేలా చేయడానికి




సైబర్ మోసగాళ్లు ఉద్వేగభరితమైన మాటలు మాట్లాడతారని, కట్టుకథలతో అత్యవసర పరిస్థితిని క్రియేట్ చేసి, ఒత్తిడి తెస్తారని తమ ఖాతాదారులకు సూచిస్తోంది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఈ స్కామ్‌లో మోసగాళ్లు చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు. ఇతరులు చేసిన పొరపాటును సరిదిద్దడానికి సహాయం చేయాలనుకునే మానవ సహజ గుణాన్ని వాడుకుంటున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలని చెబుతుంది ఎస్‌బీఐ. ఎందుకుంటే చాలా మంది మిస్టేక్‌లో వచ్చిన మనీని తిరిగి ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తుంటారు. అంతేకానీ, తమకు వచ్చిన పేమెంట్ రిక్వెస్ట్‌ను జాగ్రత్తగా గమనించరు. పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు అడిగే సంప్రదాయ మోసానికంటే ఈ జంప్డ్ డిపాజిట్ స్కామ్ భిన్నమైంది. ఇందులో బాధితులే స్వయంగా ట్రాన్సక్షన్‌కు ఆమోదం తెలుపుతారు. కాబట్టి, కచ్చితంగా డబ్బు వెళ్లిపోతుందనే విషయాన్ని ఖాతాదారులు గమనించాలని హెచ్చరిస్తోంది ఎస్‌బీఐ.

**జాగ్రత్తలు సూచిస్తున్న ఎస్‌బీఐ :**

పొరపాటున మనీ సెండ్ చేశామని చెప్పే గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని ప్రజలకు సూచించింది ఎస్‌బీఐ.

మీ బ్యాంకింగ్ యాప్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్ ద్వారా ఆ ట్రాన్సక్షన్‌ను సరిచూసుకోవాలి.

ఒకవేళ మీ అకౌంట్‌లోకి డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో కచ్చితంగా తెలియనట్లయితే, బ్యాంకు బ్రాంచ్‌ను సంప్రదించి ఆ వివరాలు తెలుసుకోవాలి.

ఎవరైనా సరే గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఖూ× కలెక్ట్ రిక్వెస్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించొద్దని చెబుతున్నారు ఎస్‌బీఐ అధికారులు.

అత్యవసరంగా స్పందించాలని ఒత్తిడి చేస్తే, వాటిని పట్టించుకోవద్దని చెబుతున్నారు.

# బెంగళూరు రియల్ ఎస్టేట్ దూకుడు!



### మెట్రో పుణ్యమా అని ఆ ఏరియాల్లో

### 40% పెరగనున్న ధరలు!

బెంగళూరు అంటే ముందుగా ట్రాఫిక్ గుర్తొస్తుంది. కానీ ఇప్పుడు సీన్ మారుతోంది! బెంగళూరు అంటే మెట్రో సర్వీస్ కు కేరాఫ్ అనేగా సిటీ డెవలప్ అవుతుంది. మన సిలికాన్ వ్యాలీలో మెట్రో నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తుండటంతో, రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక్కసారిగా హీటెక్కింది. ముఖ్యంగా కొత్తగా వస్తున్న యెల్లో లైన్, పింక్ లైన్ మెట్రోల వల్ల కొన్ని ఏరియాల్లో ఇళ్ల ధరలు ఆకాశాన్ని తాకబోతున్నాయని ప్రముఖ సంస్థ 'కొలియర్స్ ఇండియా' తాజా నివేదిక వెల్లడించింది. వచ్చే రెండేళ్లలో ప్రాపర్టీ రేట్లు ఏకంగా 20% నుండి 40% వరకు పెరిగే అవకాశం ఉందట! ఏ ఏరియాల్లో డిమాండ్ పెరుగుతోంది ముఖ్యంగా సౌత్ బెంగళూరులో మెట్రో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2025లో అందుబాటులోకి వచ్చిన యెల్లో లైన్ (ఆర్వీ రోడ్ - బొమ్మసంద్ర) ఎలక్ట్రానిక్ సిటీ వంటి ఐటీ హబ్‌లకు కనెక్టివిటీని పెంచింది. దీనివల్ల ఆ ప్రాంతాల్లో రేట్లు ఇప్పటికే భారీగా పెరిగాయి. ఇక ఇప్పుడు అందరి కళ్లు పింక్ లైన్ (కాలేన అగ్రహార - నాగవార) మీద ఉన్నాయి. ధరల పెరుగుదల అంచనాలు ఇలా ఉన్నాయి.. బన్నెరఘట్ట రోడ్డు: ఇక్కడ పింక్ లైన్ ప్రభావం వల్ల వచ్చే రెండేళ్లలో ధరలు 30% నుండి 40% వరకు పెరగొచ్చని అంచనా. జేపీ నగర్: ఇక్కడ కూడా మెట్రో రాకతో 20% నుండి 30% వరకు ప్రాపర్టీ విలువ పెరగనుంది. ఎలక్ట్రానిక్ సిటీ: ఇప్పటికే 45% పెరుగుదల చూసి న ఈ ఏరియాలో, మరో 20-30 % పెరిగే ఛాన్స్ ఉంది. బీటీఎమ్ లేఅవుట్ & జయనగర్: ఈ ప్రాంతాల్లో కూడా 10% నుండి 20% వరకు పెరుగుదల కనిపిస్తుంది. ఎందుకు ఈ పెరుగుదల సాధారణంగా ఎక్కడైనా రవాణా సౌకర్యం పెరిగితే అక్కడ డిమాండ్ పెరుగుతుంది. పింక్ లైన్ అందుబాటులోకి వస్తే బన్నెరఘట్ట రోడ్డు, జేపీ నగర్, శివాజీ నగర్ వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రయాణం చాలా ఈజీ అయిపోతుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల ఐటీ ఉద్యోగులు, మిడిల్ క్లాస్ ఫ్యామిలీలు ఈ ఏరియాల్లో ఇళ్లు కొనడానికి లేదా అద్దెకు ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారు. దీనివల్ల లగ్జరీ అపార్ట్‌మెంట్లతో పాటు మిడిల్-ఇన్కమ్ ఇళ్లకు కూడా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. డెవలపర్ల ప్లాన్ ఏంటి ఈ డిమాండ్‌ను గమనించిన పెద్ద పెద్ద బిల్డర్లు పింక్ లైన్ పరిసర ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులను వేగంగా లాంచ్ చేస్తున్నారు. ఆఫీస్ స్పేస్‌లు, రిటైల్ షాపులు, హోటళ్లు కూడా ఇక్కడ భారీగా రాబోతున్నాయి. మొత్తానికి, బెంగళూరు లో ఇల్లు కొనాలనే ఆలోచన ఉంటే మాత్రం ఆలస్యం చేయకపోవడమే మంచిదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఎందుకంటే మెట్రో రైలు పట్టాలెక్కే కొద్దీ, ఇళ్ల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు వెళ్లేలా ఉన్నాయి!

# ఆఫీస్‌కు వెళ్లక్కర్లేదు బాస్ టెన్షన్ లేదు!

### జీతం మాత్రం 9 కోట్లు! ఇదెలా సాధ్యం

సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వార్త ట్రెండింగ్ ) లో ఉంది. సాధారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో లేదా పెద్ద కంపెనీల్లో 15-20 ఏళ్ల అనుభవం ఉన్నవారికి కోట్లలో జీతం ఉండటం చూస్తుంటాం. కానీ, కేవలం 3 ఏళ్ల ఎక్స్‌పీరియన్స్‌తో ఏకంగా రూ. 9 కోట్ల వార్షిక ప్యాకేజీని అందుకుంటున్నానని ఒక యువతి చేసిన పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. సతాక్షి అనే యువతి తన రిమోట్ వర్క్ శాలరీ వివరాలను వెల్లడించడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. గూగుల్ మేనేజర్‌తో సమానంగా.. సతాక్షి తన పోస్ట్‌లో పేర్కొన్న దాని ప్రకారం.. ఆమె అందుకుంటున్న ప్యాకేజీ గూగుల్ ఇండియాలోని ఒక సీనియర్ మేనేజర్ శాలరీతో సమానం. "ఇదే రిమోట్ ఎంప్లాయ్‌మెంట్ అందం" అంటూ ఆమె చెప్పుకొచ్చింది. మొదట్లో చాలా మంది ఇది నిజం కాదని కొట్టిపారేసినప్పటికీ, ఆమె తన ఆఫర్ లెటర్ స్క్రీన్ షాట్‌లను షేర్ చేయడంతో అందరి నోళ్లు మూతపడ్డాయి. తన విజన్, ఆలోచనా విధానం కంపెనీ లక్ష్యాలకు అనుగుణంగా ఉండటం వల్లే ఈ భారీ ప్యాకేజీ లభించిందని ఆమె తెలిపింది. కేవలం కంపెనీలే లక్ష్యం వద్దు! చాలా మంది యువత మెటా, అమెజాన్, ఆపిల్, నెట్‌ఫ్లిక్స్, గూగుల్ వంటి దిగ్గజ కంపెనీల వెంటే పడుతుంటారు. కానీ సతాక్షి మరోలా ఆలోచించమని చెబుతోంది. అక్కడ పోటీ విపరీతంగా ఉంటుందని, కేవలం ఆ రొటీన్ పద్ధతిలో వెళ్లకుండా గ్లోబల్ రిమోట్ మార్కెట్‌ను ఎక్స్ ప్లోర్ చేయాలని సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా టాలెంట్ ఉన్నవారి కోసం భారీగా చెల్లించే కంపెనీలు చాలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడింది. కోట్లలో జీతం రావాలంటే ఏం చేయాలి డాలర్లు లేదా యూరోలలో జీతం ఇచ్చే రిమోట్ జాబ్స్ సాధించడం అంత సులభం కాదని ఆమె హెచ్చరించింది. నైపుణ్యం ఏదైనా ఒక రంగంలో పూర్తి పట్టు సాధించాలి. నెట్‌వర్కింగ్: గ్లోబల్ కంపెనీలతో నిరంతరం టచ్‌లో ఉండాలి. నిలకడ: ఫుల్ టైమ్ జాబ్ చేస్తూనే గ్లోబల్ అవకాశాల కోసం వెతకడం మానేయకూడదు. అందరూ చేసే పని చేస్తే అందరికీ వచ్చే జీతమే వస్తుందని, ప్రత్యేకంగా ఎదగాలంటే గ్లోబల్ మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా స్కిల్స్ పెంచుకోవాలని ఆమె స్పష్టం చేసింది. రిమోట్ వర్క్ ఎందుకు బెస్ట్ ప్రస్తుతం సాఫ్ట్‌వేర్, ఏఐ , డిజైనింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో ఉన్నవారికి దేశ సరిహద్దులతో సంబంధం లేకుండా అవకాశాలు వస్తున్నాయి. ఇండియాలో ఉంటూనే అమెరికా లేదా యూరప్ కంపెనీలకు పని చేయడం వల్ల తక్కువ ఖర్చుతో కూడిన జీవనం



సాగిస్తూనే, విదేశీ కరెన్సీలో భారీగా సంపాదించే వీలుంటుంది. ఈ ట్రెండింగ్ పోస్ట్ ద్వారా మనకు అర్థమయ్యే విషయం ఒక్కటే.. సక్సెస్‌కు ఇప్పుడు పాత పద్ధతులే కాదు, కొత్త మార్గాలు కూడా చాలా ఉన్నాయి! మరో ముఖ్యమైన విషయం ఏంటంటే, ఇలాంటి భారీ ప్యాకేజీలు అందరికీ ఒకేసారి రాకపోవచ్చు, కానీ ప్రయత్నం మాత్రం ఆపకూడదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు డిగ్రీల కంటే కేవలం ప్రతిభకే పట్టం కడుతున్నాయి. మీరు ఏ ఊరిలో ఉన్నా, మీ దగ్గర గ్లోబల్ మార్కెట్‌కు కావాల్సిన నైపుణ్యం ఉంటే ఆకాశమే హద్దుగా సంపాదించవచ్చు. అందుకే రొటీన్ బాటలో కాకుండా, కొత్త టెక్నాలజీలను నేర్చుకుంటూ అంతర్జాతీయ వేదికలపై మీకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది!

# ఉద్యోగం వదిలేసి స్టార్టప్ మొదలుపెట్టాడు




4 నెలల్లోనే రూ. 1 కోటి కొల్లగొట్టాడు! కేవలం 24 ఏళ్ల వయసులోనే ఓ భారతీయ యువ స్టార్టప్ ఫౌండర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. తన స్టార్టప్ కేవలం నాలుగు నెలల్లోనే రూ. 1 కోటి ఆదాయాన్ని ఆర్జించిందని ఆయన చేసిన ప్రకటన నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వార్త ఇప్పుడు ఉద్యోగుల మధ్య పెద్ద చర్చకు దారితీసింది. చాలామంది యువ ప్రొఫెషనల్స్ తమ రెగ్యులర్ ఉద్యోగాలను వదిలేసి, స్టార్టప్ రంగంలో అదృష్టాన్ని పరీక్షించుకోవాలని కలలు కంటున్నారు. అన్ష్ చౌదరి తన కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆన్‌లైన్ క్రియేటర్ల కోసం 'హఅఅన్మశ్రీమ్హుంవ' అనే స్టార్టప్‌ను ప్రారంభించారు. భారతదేశంలో ప్రస్తుతం పెరుగుతున్న 'సైడ్ హజిల్' సంస్కృతికి ఇదొక నిదర్శనం. ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ లింక్స్‌ను సులభంగా మేనేజ్ చేసుకోవడానికి, తద్వారా ఆదాయాన్ని పెంచుకోవడానికి ఈ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడుతుంది. డిజిటల్ టూల్స్ స్థానిక ఆర్థిక వ్యవస్థను ఏ స్థాయిలో మారుస్తున్నాయో ఈ స్టార్టప్ వృద్ధిని చూస్తే అర్థమవుతుంది. రూ. 1 కోటి క్లెయిమ్ - ఇండియాలో క్రియేటర్ టూల్స్ ట్రెండ్ రూ. 1 కోటి అనగానే అది మొత్తం లాభం అని అనుకుంటే పొరపాటే. ఇది ప్లాట్‌ఫామ్ ద్వారా జరిగిన మొత్తం సేల్స్ ను సూచిస్తుంది. అంటే, వివిధ క్రియేటర్లు ఈ ప్లాట్‌ఫామ్ ఉపయోగించి జరిపిన లావాదేవీల మొత్తం ఇది. స్టార్టప్‌కు వచ్చే అసలు ఆదాయం కేవలం ట్రాన్సాక్షన్ ఫీజులు, మంత్లీ సబ్‌స్క్రిప్షన్ల ద్వారా మాత్రమే వస్తుంది. కొత్తగా బిజినెస్ మొదలుపెట్టే ప్రతి భారతీయ యువ పారిశ్రామికవేత్త ఈ లెక్కలను స్పష్టంగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ రంగంలో భారత్ గ్లోబల్ హబ్‌గా మారుతోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో క్రియేటర్ టూల్స్‌కు ఇప్పుడు విపరీతమైన డిమాండ్ ఉంది. డిజిటల్ ప్రొడక్ట్స్ అమ్మడానికి లేదా పెయిడ్ కన్సల్టేషన్ల కోసం వారు ఈ యాప్స్‌ను వాడుతున్నారు. సాధారణంగా ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లు ప్రతి సేల్‌పై 5 నుంచి 10 శాతం వరకు ఫీజును వసూలు చేస్తాయి. వివరాలు వివరణ స్టార్టప్ పేరు రిపోర్ట్ చేసిన సేల్స్ 1 కోటి ఆదాయ రకం ప్లాట్‌ఫామ్ ఇలాంటి బిజినెస్ ప్రారంభించాలంటే పక్కా ప్లానింగ్, చట్టపరమైన ట్యాక్స్ నిబంధనల అవగాహన ఉండాలి. టర్నోవర్ నిర్దేశిత పరిమితి దాటినప్పుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే, ఫుల్ టైమ్ ఉద్యోగానికి రాజీనామా చేసే ముందే, మీ ఐడియాలను సైడ్ ప్రాజెక్ట్‌లుగా టెస్ట్ చేయడం ఉత్తమం. దీనివల్ల రిస్క్ తగ్గుతుంది. ఫౌండర్ సక్సెస్ స్టోరీ ఇంటర్నెట్ పవర్‌ను మరోసారి నిరూపించింది. ఇది ఎంతోమందికి సొంతంగా బిజినెస్ ప్రారంభించాలనే స్ఫూర్తినిస్తోంది. అయితే, కేవలం ఒక్క వైరల్ మూమెంట్‌తోనే విజయం రాదు, దీర్ఘకాలం రాణించాలంటే నిరంతర కష్టపడే తత్వం చాలా అవసరం.

# ముందు ఆ నిషేధం ఎత్తివేయండి తర్వాత చర్చలు గురించి మాట్లాడదాం



ట్రంప్‌కు ఇరాన్ దిమ్మతిరిగే షరతు అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మరో కీలక మలుపు తిరిగాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని నివారించేందుకు పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న శాంతి చర్చలకు హాజరయ్యే విషయంలో టెహ్రాన్ అత్యంత కఠినమైన షరతును విధించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా సైన్యం విధిస్తున్న నావికా దళ దిగ్బంధనాన్ని తక్షణమే ఎత్తివేస్తేనే తాము చర్చల బల్ల ముందుకు వస్తామని ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ స్పష్టం చేశారు. అమెరికా ఒకవైపు కాల్పుల విరమణను పొడిగిస్తూనే.. మరోవైపు ఓడరేవులను దిగ్బంధించడం 'యుద్ధ విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే'నని ఆయన అభివర్ణించారు. శాంతిని కోరితే తాము సిద్ధమని, ఒకవేళ యుద్ధమే కావాలనుకుంటే దానికి కూడా ఇరాన్ వెనకాడదని ఆయన హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్థాన్ నాయకత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇరాన్ ఉన్నతాధికారుల నుండి మాత్రం వ్యతిరేక సంకేతాలే అందుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ సలహాదారు మహ్దీ మొహమ్మదీ అమెరికా వైఖరిని ఎద్దేవా చేస్తూ, "ఓడిపోతున్న పక్షం షరతులు విధించదు" అని వ్యాఖ్యానించారు.కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ కీలక ప్రకటన..హార్ముజ్ జలసంధిని వదిలేది లేదంటూ ఇరాన్‌కు మరో వార్నింగ్.. మరోవైపు ఇస్లామాబాద్‌లో జరగాల్సిన ఈ చర్చలపై అనిశ్చితి నీడలు కమ్ముకున్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, వారి ప్రతినిధి బృందం పాకిస్థాన్ పర్యటనను వైట్ హౌస్ ప్రస్తుతానికి నిలిపివేసింది. అయినప్పటికీ, పాకిస్థాన్ ప్రభుత్వం మాత్రం శాంతి చర్చల కోసం అత్యున్నత స్థాయి భద్రతా ఏర్పాట్లు చేసింది. ఇస్లామాబాద్ మరియు రావల్పిండి పరిసర ప్రాంతాల్లో దాదాపు 20,000 మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించింది. పాకిస్థాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేస్తున్న రాయబార ప్రయత్నాలు ఫలించాలంటే, అమెరికా దిగ్బంధనాన్ని సడలించాలని పట్టుబడుతోంది. ఈ పరిణామాలు గమనిస్తే, కాల్పుల విరమణ పొడిగించబడినప్పటికీ, దిగ్బంధనం కొనసాగినంత కాలం చర్చలు పట్టాలెక్కడం కష్టమనిపిస్తోంది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ 'మైండ్ గేమ్' అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# హార్ముజ్ జలసంధిపై ట్రంప్ కీలక ప్రకటన

### ఒమన్ దేశాన్ని మిస్సైల్స్‌తో పేల్చేస్తామంటూ వార్నింగ్




మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు అమెరికా సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన సైనిక చర్యల నేపథ్యంలో.. గత ఫిబ్రవరి నెలాఖరు నుండి ఇరాన్ ఈ కీలకమైన జలమార్గాన్ని దాదాపుగా మూసివేసింది. సాధారణంగా ప్రపంచవ్యాప్త చమురు సరఫరాలో ఐదో వంతు ఈ మార్గం గుండానే సాగుతుంది. దీని దిగ్బంధం వల్ల అంతర్జాతీయంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం తలెత్తింది, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఏర్పడటంతో అన్ని దేశాల్లోనూ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఉత్కంఠభరిత వాతావరణంలో.. జలసంధి గుండా ప్రయాణించే ఓడలపై సంయుక్తంగా సుంకం (టారిఫ్) విధించేందుకు ఇరాన్ , ఒమన్ దేశాల మధ్య రహస్య చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. అమెరికాకు సుదీర్ఘకాలంగా మిత్రదేశంగా ఉన్న ఒమన్‌ను తమ వైపు తిప్పుకుని, ఈ సుంకాల వసూలు యంత్రాంగానికి మద్దతు ఇచ్చేలా ఒప్పించాలని టెహ్రాన్ ప్రయత్నిస్తోందని ఒక ప్రాంతీయ అధికారిని ఉటంకిస్తూ అసోసియేటెడ్ ప్రెస్ ఇటీవల ఒక నివేదికను విడుదల చేసింది. ఈ పరిణామం వాషింగ్టన్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఒక క్యాబినెట్ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత నాటకీయమైన, కఠినమైన వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధి అనేది పూర్తిగా అంతర్జాతీయ జలాల్లో భాగమని, దానిపై ఎవరికీ ఏకపక్ష నియంత్రణ ఉండే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం నాటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ జలసంధి ప్రపంచ దేశాలన్నింటికీ అందుబాటులో ఉండబోతోందని, దీనిని ఎవరూ తమ ఆధీనంలోకి తీసుకోలేరని ప్రకటించారు. అమెరికా సైన్యం ఈ ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తుందని, ప్రస్తుత దౌత్యపరమైన చర్చలలో ఇది ఒక ముఖ్యమైన భాగమని ఆయన పేర్కొన్నారు అమెరికా ఆటలు సాగవిక.. ఇజ్రాయెల్‌ను భూమ్మీద లేకుండా నాశనం చేస్తాం.. దాడుల తర్వాత ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్.. అయితే, ఒమన్ దేశం ఇరాన్‌తో చేతులు కలపడంపై ట్రంప్ అసాధారణ రీతిలో స్పందించారు. ఒమన్ గనుక అంతర్జాతీయ నిబంధనల ప్రకారం మర్యాదగా ప్రవర్తించకపోతే, ఆ దేశాన్ని క్షిపణులతో పేల్చివేయడానికి కూడా వెనకాడబోమని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఒమన్‌కు తమ బలం ఏంటో తెలుసని, వారు లొంగి ఉంటే క్షేమంగానే ఉంటారని వ్యాఖ్యానించారు. ఇరాన్ ఈ జలసంధిని నియంత్రించాలని చూస్తోందని, కానీ అమెరికా దానికి ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోదని ఆయన నొక్కి చెప్పారు. మరోవైపు, ఇరాన్‌తో ఒక శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఇటీవలి వారాల్లో ట్రంప్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. బుధవారం నాటి సమావేశంలో ట్రంప్ నేరుగా ఇరాన్‌పై వ్యూహాత్మక ఆరోపణలు చేశారు. అమెరికాలో రాబోయే నవంబర్ మధ్యంతర ఎన్నికల వరకు ఎలాగైనా సమయాన్ని వృథా చేయాలని, ఒప్పందాన్ని ఆలస్యం చేస్తూ "నా కోసం వేచి చూడాలని" ఇరాన్ ప్లాన్ చేస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల ఫలితాలను బట్టి తమ తదుపరి అడుగులు వేయాలని టెహ్రాన్ భావిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, అమెరికా అంతర్గత రాజకీయాల్లోనూ ఈ యుద్ధ వ్యూహంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వారాంతంలో ఇరాన్‌తో ఒక మైత్రి ఒప్పందం అంచున ఉన్నామని ట్రంప్ సంకేతాలు ఇవ్వడం రిపబ్లికన్ పార్టీలోని కఠిన నిర్ణయాలు కోరుకునే యుద్ధోన్మాద నాయకులకు నచ్చలేదు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై యుద్ధానికి ఆదేశించాలన్న ట్రంప్ మునుపటి వివాదాస్పద నిర్ణయాన్ని గట్టిగా సమర్థించిన వారే, ఇప్పుడు ఆయనపై విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా సెనేట్ సాయుధ సేవల కమిటీకి అధ్యక్షత వహిస్తున్న రోజర్ వికర్ సోషల్ మీడియా ద్వారా తన అసంతృప్తిని బహిర్గతం చేశారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న 60 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ ప్రతిపాదన ఒక పెద్ద విపత్తుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. అమెరికా సైన్యం చేపట్టిన "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" ద్వారా ఇప్పటివరకు సాధించిన సైనిక విజయాలన్నీ ఈ విరామం వల్ల బూడిదలో పోసిన పన్నీరవుతాయని, శత్రువుకు కోలుకునే అవకాశం ఇచ్చినట్లవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తమ్మీద, హ్‌త్ఖుత్ శీట నశీతీఎబఓ చుట్టూ తిరుగుతున్న ఈ రాజకీయాలు అంతర్జాతీయంగా యుద్ధ మేఘాలను మరింత దట్టం చేస్తున్నాయి.



# 100 కథలు రిజెక్ట్.. ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సునామీ.. తొలిరోజే రూ. 135 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం.. టీజర్ రిలీజ్



టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర చేస్తున్న సినిమా 'ద ఇండియన్ స్టోరీ'. మన దేశంలో పురుగు మందుల వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయే అంశం ఆధారంగా ఈ మూవీ తీశారు. ఇందులో కాజల్.. న్యాయవాదిగా కనిపించనుంది. కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. వచ్చే నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. అయితే సినిమాలోని విజువల్స్ ఏం చూపించకుండా కాన్సెప్ట్ ఏం ఉండబోతుందనే స్లైడ్స్ మాత్రమే వేశారు. 'మనం ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం', '50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల పురుగు మందులు వాడుతున్నాం', '20 కోట్ల మంది ప్రజలు వీటి బారిన పడ్డారు', 'ప్రతి మూడు కుటుంబాల్లో ఒకటి క్యాన్సర్‌తో పోరాడుతోంది', 'ప్రతి నిమిషానికి ఒకరిద్దరు చనిపోతున్నారు', 'ప్రతి ఏడాది 10 లక్షల మందికి పైగా చనిపోతున్నారు', ఇదే 'ద ఇండియా స్టోరీ' అని చూపించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శివాజీ టీషర్ట్ వేసుకుని చిక్కుల్లో పడ్డ రితేష్ దేశ్‌ముఖ్.. నెటిజన్ల ఆగ్రహంతో క్షమాపణలు!



బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ఉన్న టీషర్ట్ వేసుకోవడం వల్ల తలెత్తిన వివాదంపై సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇటీవల రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ముద్రించి ఉన్న ఒక టీషర్ట్‌ను ధరించగా, దానికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే దీనిపై శివాజీ మహారాజ్ అనుచరులు, మరాఠా సంఘాలు, నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శివాజీ మహారాజ్ వంటి మహోన్నత వ్యక్తి చిత్రాన్ని టీషర్ట్‌లపై ముద్రించి ధరించడం ఆయనను అవమానించడమేనని, ఇది మరాఠా ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసిందని వారు మండిపడ్డారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడంతో నటుడు రితేష్ దేశ్‌ముఖ్ వెంటనే స్పందించి, తన వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే తనకు ఎనలేని గౌరవమని, ఆయన ఎప్పుడూ తన గుండెల్లోనే ఉంటారని రితేష్ పేర్కొన్నారు. ఆ టీషర్ట్ వేసుకోవడం వెనుక ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశం తనకు లేదని, కేవలం తనకున్న అభిమానాన్ని చాటుకోవడానికే అలా చేశానని ఆయన వివరించారు. అయినప్పటికీ దీని వల్ల శివాజీ మహారాజ్ ప్రేమికులు మరియు అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని తనకు తెలిసిందని, అందుకే తాను హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని రితేష్ మరాఠీ, హిందీ భాషల్లో ఒక సుదీర్ఘమైన నోట్‌ను విడుదల చేశారు.




# నిర్మాతగా మారిన నాగచైతన్య..

## నాగార్జున క్లాప్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైన 'దూత 2'

అక్కినేని అభిమానులకు మరియు ఓటీటీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సంచలన విజయం సాధించిన సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్ అధికారికంగా ప్రారంభమైంది. 'దూత సీజన్ 2' పూజా కార్యక్రమాలు అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ క్రేజీ సీక్వెల్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ మొత్తానికి తన ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఈ సిరీస్‌తో అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో ఒక మైల్‌స్టోన్ చాప్టర్ మొదలైంది. కేవలం హీరోగానే కాకుండా, ఈ 'దూత 2' సిరీస్ ద్వారా ఆయన నిర్మాతగా సరికొత్త అవతారమెత్తారు. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్‌లతో కలిసి చైతన్య స్వయంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా నాగచైతన్య స్పందిస్తూ, దూత సెకండ్ చాప్టర్‌లో అడుగుపెట్టడం, అలాగే నిర్మాతగా తన మొదటి అడుగు పడటం చాలా సంతోషంగా ఉందని, ఇదొక శుభపరిణామమని, ఇకపై మరింత మ్యాజిక్ క్రియేట్ అవ్వబోతోందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. మొదటి సీజన్‌ను మైండ్ బ్లోయింగ్ ట్విస్టులతో అద్భుతంగా తెరకెక్కించిన టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ ఈ రెండో సీజన్‌ను కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. మొదటి సీజన్‌లో కీలక పాత్రలు పోషించిన మలయాళ నటి పార్వతి తిరువోతు, తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ఈ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇషాన్ ఛాబ్రా సంగీతం అందిస్తుండగా, ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పద్మాకర్, ప్రవళ్య, అనుష పుంజాల తదితరులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పర్యవేక్షణలో భాగస్వాములుగా ఉన్నారు.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314